# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మనస్తేత్రం
Follow
పేజీలు 10

ఆదివారం, ఫిబ్రవరి 25, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD



## వీఐపీల డ్రైవర్స్‌కు ఫిట్‌నెస్ టెస్ట్ చేస్తాం: మంత్రి పొన్నం



**హైదరాబాద్:** వీఐపీల దగ్గర ఉన్న డ్రైవర్స్‌కు ఫిట్‌నెస్ టెస్ట్ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం మంత్రి పొన్నం మీడియా చిట్ చాట్‌లో మాట్లాడారు. 'మహాలక్ష్మి కింద కండక్టర్లు అనవసరంగా టికెట్లు కొడితే.. పట్టుబడితే చర్యలు తీసుకుంటాం. గతంలో రెగ్యులర్‌గా 44 లక్షల ప్రయాణాలు ఉంటే.. ఇప్పుడు 55 లక్షలకు పైగా ఉంది. ఆటోవాళ్లకు రూ. 12 వేల హామీ ఇచ్చాం.. నెరవేరుస్తాం. ఆటోలు కొనుగోలు పెరిగింది, ఆటోలకు నష్టం ఉంటే కొత్తవి ఎందుకు కొంటారు?. ... కుల గణనపై అధికారులకు శిక్షణ ఇస్తాం. బిహార్‌లో 2.5 లక్షల మంది అధికారులను కేటాయించి ఒకొక్కరికి 150 ఇల్లు ఇచ్చారు. ఇక్కడ కూడా ఇళ్లను బట్టి.. అధికారులను నియమిస్తాం. నోడల్ ఆఫీసర్‌గా బీసీ వెల్ఫేర్ డిపార్టుమెం?ట్ ఉంటుంది. కవితకు సీబీఐ నోటీసులు వాయిదాల పద్ధతిలో వస్తున్నాయి.

# పాలమూరు బీజేపీ టికెట్ రేసులో నిస్వార్థ నేత





### తొలినుంచి ఆర్‌ఎస్‌ఎస్‌లో బండారి శాంతికుమార్

- ఉన్నత విద్యావంతుడు.. మచ్చ లేని జీవితం
- పాలమూరు మోదీగా శాంతికుమార్ కు మరో పేరు
- మున్నూరు కాపుల రూపంలో సామాజిక వర్గం అండ
- ప్రజలతో మమేకం.. బీజేపీ రాష్ట్ర కోశాధికారిగా బాధ్యతలు
- పాలమూరును ప్రగతిపథంలో నడపడమే ధ్యేయం

హైదరాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి

ఈ రోజుల్లో రాజకీయాల్లో మచ్చ లేని నాయకులు ఎవరుంటారు..? ఏ పనిచేసినా ఎంతో కొంత లాభం చూసుకునేవారు తప్ప నిస్వార్థంగా సేవ చేసేవారు ఎవరుంటారు..? ధర్మం కోసం.. పార్టీ కోసం జీవితాన్ని త్యాగం చేసినవారు ఎవరుంటారు? రెండు చేతులా సంపాదించుకునేవారు తప్ప.. తన సంపాదనను ఖర్చు పెట్టేవారు ఎవరుంటారు..? ఇలాంటి ప్రశ్నలకు సమాధానమే.. బండారి శాంతికుమార్. తొలి నుంచి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) నేపథ్యం, ఉన్నత విద్యార్హత, మచ్చ లేని జీవితం, ప్రజలతో మమేకం, హిందూ ధర్మం కోసం పాటుపడే తత్వం, అత్యధిక సంఖ్యలో ఉన్న మున్నూరు కాపు సామాజిక వర్గం అండ.. ఇన్ని ప్రత్యేతకలున్న బండారి శాంతికుమార్ ఇన్నాళ్లూ లో ప్రొఫైల్ కొనసాగించారు. జాతీయ పార్టీ అయిన బీజేపీ రాష్ట్ర కోశాధికారి స్థాయిలో ఉన్నప్పటికీ ఆయన తన హోదాను పార్టీ బాధ్యతల నిర్వహణకే తప్ప ఎప్పుడూ గొప్పగా చెప్పుకోలేదు. ప్రొఫెషనల్‌గా చార్టెడ్ అకౌంటెంట్ వంటి ఉన్నత స్థాయిలో ఉన్న శాంతికుమార్ ఇప్పుడు రాజకీయంగా అత్యంత చర్చనీయాంశం కాబోతున్నారు.

**బలమున్న పాలమూరు బరిలో..**

ఉమ్మడి పాలమూరు జిల్లా బీజేపీకి బలమున్న జిల్లా. కమలం పార్టీ 1998లోనే పార్లమెంటు సీటును గెలుచుకున్నది. అలాంటిచోట నుంచి ఈసారి ఎన్నికల్లో బండారి శాంతికుమార్ పోటీకి సిద్ధమవుతున్నారు. మొదటినుంచి ఆర్ఎస్ఎస్ లో ఉన్న శాంతికుమార్ ఈ స్థానానికి బలమైన అభ్యర్థి అవుతారనడంలో సందేహం లేదు. మరోవైపు బీజేపీ టికెట్ కోసం పోటీపడుతున్నవారిలో మిగతావారిపై ఏదో విధమైన ఆరోపణలున్నాయి. పలుసార్లు పార్టీలు మారి వచ్చారు. అవసరార్థం రాజకీయాలు చేస్తూ మూడు, నాలుగు పార్టీలు మారిన వారూ ఉండడం గమనార్హం. కానీ, బండారి శాంతికుమార్ కు మొదటినుంచి సంఘ్, బీజేపీలోనే కొనసాగిన ప్రత్యేకత సొంతం. అంతేకాక ఆయనపై ఎలాంటి ఆరోపణలు కానీ, విమర్శలు కానీ లేవు. ఈ నేపథ్యంలోనే శాంతికుమార్ పాలమూరు బీజేపీకి సరైన అభ్యర్థి అవుతారనే అభిప్రాయం వస్తోంది. కాగా, 2014లో బీజేపీ ఎంపీ టికెట్ ఆశించారు శాంతికుమార్. పార్టీ తరఫున నామినేషన్ సైతం వేశారు. ఆఖరి నిమిషంలో అప్పట్లో టీడీపీ నుంచి బీజేపీలో చేరిన నాగం జనార్దన్‌రెడ్డికి పార్టీ అవకాశం కల్పించింది.

**పాలమూరు మోదీ:** నిరాడంబర జీవనం, నిస్వార్థ స్వభావం, నిజాయతీతో కూడిన రాజకీయాల కారణంగా బండారి శాంతికుమార్ ను పాలమూరు మోదీగా అభివర్ణిస్తుంటారు బీజేపీ కార్యకర్తలు, నాయకులు. సాధారణ స్థాయి నుంచి రాష్ట్ర కోశాధికారిగా ఆయన ఎదిగిన తీరును గొప్పగా చెబుతుంటారు. ఉన్నత విద్యావంతుడు అయినప్పటికీ తన మాట తీరులో, ప్రవర్తనలో కించిత్ దర్పం కూడా చూపకుండా.. సాధారణ ప్రజలకు అందుబాటులో ఉంటారు శాంతికుమార్.

### సొంత సామాజిక వర్గం అండ

వ్యక్తిగతంగా ఉన్నతుడైన బండారి శాంతికుమార్ కు మరో ప్రధాన బలం సొంత సామాజిక వర్గం. బీసీల్లోని ప్రధానమైన మున్నూరు కాపు కులానికి చెందిన ఈయనకు ఎన్నికల సందర్భంగా ఆయన వర్గం కచ్చితంగా అండగా నిలవనుంది. అందులోనూ పాలమూరు జిల్లాలో చైతన్యవంతులైన బీసీలు అధికం. ఇక్కడినుంచి ఎంపీలుగా గెలిచినవారే దీనికి నిదర్శనం. 2004లో కాంగ్రెస్ తరఫున నెగ్గిన విఠల్ రావు పద్మశాలీ వర్గం వారు. మల్లికార్జున గౌడ్ మూడుసార్లు గెలుపొందారు.

### తటస్థ కోటాలో శాంతికుమార్ వైపే మొగ్గు

పాలమూరు బీజేపీ టికెట్ కు మరో ఇద్దరు కీలక నేతలూ పోటీ పడుతున్నప్పటికీ.. తటస్థుడు, పార్టీకి మొదటినుంచి సేవ చేసివారు, సంఘ్ తో అనుబంధం రీత్యా శాంతి కుమార్ వైపే అధిష్ఠానం మొగ్గుచూపుతుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అన్నిటికిమించి ఏకంగా ప్రధాని మోదీ అభిప్రాయమూ ఈ కోణంలోనే ఉన్నది అన్న చర్చ సాగుతోంది. అదే నిజమైతే శాంతికుమార్ కు టికెట్ దక్కడం ఖాయమని.. మోదీ వేవ్ లో ఆయన గెలుపు నల్లేరు మీద నడక కానుందనే అభిప్రాయాలన్ని బీజేపీ వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి.

## రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా చిన్నారెడ్డి



**హైదరాబాద్-వనపర్తి:** రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీచేసింది. ప్రస్తుతం ఆయన కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. వనపర్తి జిల్లా గోపాల్‌పేట మండలం జయన్న తిరుమలాపూర్‌లో 1955 జూన్ ఒకటిన జన్మించిన చిన్నారెడ్డి ఏజీ ఎంఎస్సీ చదివి మలేసియాలో పీహెచ్‌డీ పూర్తిచేశారు. ఎల్ఎల్‌బీ కూడా చదివారు. 1977లో యువజన కాంగ్రెస్‌లో చేరారు. వనపర్తి నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కాంగ్రెస్ ఫోరం ఏర్పాటుచేసి 2001-03 మధ్య కన్వీనర్‌గా పనిచేశారు. 2007-09 మధ్యకాలంలో ఉమ్మడి ఏపీ గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రిగా పనిచేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వనపర్తి నుంచి పోటీచేసేందుకు తొలుత ఆయనకు కాంగ్రెస్ టికెట్ ఇచ్చింది. కానీ చివరి క్షణంలో ఆయనను మార్చి మరొకరికి కేటాయించిన సందర్భంగా అధికారంలోకి రాగానే తగిన గుర్తింపునిస్తామని పార్టీ పెద్దలు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే కేబినెట్ మంత్రి హోదాలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు తెలుస్తోంది. ఆయనను పలువురు కాంగ్రెస్ నేతలు శనివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## జీవో 317పై మంత్రివర్గ ఉపసంఘం

ఛైర్మన్‌గా మంత్రి రాజనర్సింహ

సభ్యులుగా మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్

సమస్యల పరిష్కారానికి నివేదిక ఇవ్వనున్న కమిటీ

**హైదరాబాద్:** రాష్టంలో జిల్లాలు, జోన్లు, మల్టీ జోన్ల పునర్విభజనతో తలెత్తిన ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించింది. ఈ ఉప సంఘానికి వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఛైర్మన్‌గా, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా వ్యవహరించ నున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. జీవో నం.317, జీవో నం.46 కారణంగా ఎదురవుతున్న సమస్యలను ఈ కమిటీ అధ్యయనం చేసి.. ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. మంత్రివర్గ ఉప సంఘం సమావేశాలకు సంబంధిత విభాగాధిపతులు తప్పనిసరిగా హాజరు కావాలని ప్రభుత్వం ఆదేశించింది.

**ఇదీ సమస్య...:** రాష్ట్రంలో జిల్లాలు, జోన్లు, మల్టీ జోన్ల పునర్వ్యవస్థీకరణ తరువాత.. అప్పటికే పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులను ఆయా జిల్లాలు, జోన్లు, మల్టీ జోన్లలో సర్దుబాటు చేసేందుకు ప్రభుత్వం జీవో నం.317 తీసుకొచ్చింది. అయితే ఉద్యోగుల సర్దుబాటు సమయంలో స్థానికతను ప్రామాణికంగా తీసుకోలేదని, సీనియారిటీ ఆధారంగా ఉద్యోగులను ఇష్టానుసారం బదిలీ చేశారని ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి.



# వనం చేరిన సమ్మక్క..

- తిరిగి అడవికి చేరిన వన దేవత.. కన్నెపల్లికి సారలమ్మ
- నిత్యపూజ స్థలాలకు చేరిన పగిడిద్దరాజు, గోవిందరాజులు..
- ఉద్విఘ్నంగా సాగిన చివరి ఘట్టం.. భారీగా భక్తుల రాక
- మళ్లీ 2026 మాఘమాసంలో జరగనున్న మహా జాతర

**వరంగల్:** తెలంగాణ కుంభమేళాగా పిలిచే మేడారం మహాజాతర ముగిసింది. నాలుగు రోజులుగా కోటిన్నర మంది భక్తుల మొక్కులం దుకున్న వన దేవతలు సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరా జులను శనివారం సాయంత్రం వడ్డెలు (గిరిజన పూజారులు) ప్రత్యేక పూజల మధ్య వనప్రవేశం చేయించారు. ఉద్విగ్నంగా సాగిన ఈ ఘట్టాన్ని వీక్షించేందుకు జాతర చివరిరోజు కూడా భక్తులు పోటెత్తారు. వనదేవతలు అడవికి చేరే వేడుక సమయంలో వాన జల్లులు కురవడం గమనార్హం.

**చివరిరోజు కార్యక్రమం ఇలా...:** సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల వన ప్రవేశం ప్రక్రియ శనివారం సాయంత్రం 4 గంటలకు మొదలై సుమారు రాత్రి ఏడున్నర వరకు సాగింది. తల్లులను వనం నుంచి జనంలోకి తీసుకొచ్చిన పూజారులే తిరిగి అడవిలోకి చేర్చారు. ఈ క్రమంలో మధ్యాహ్నం నుంచే గద్దెల దగ్గర గిరిజన ఆచారాలతో ప్రత్యేక పూజలు జరిగాయి. సమ్మక్క ప్రధాన పూజారి కొక్కెర కృష్ణయ్య నేతృత్వంలోని వడ్డెల బృందం గద్దెలపైకి చేరుకుంది. పూజల తర్వాత సమ్మక్క తల్లిని గద్దెల ప్రాంగణం నుంచి భక్తులను దాటుకుంటూ బయటికి తీసుకెళ్లి రాత్రి 7.27 గంటల సమయంలో చిలకలగుట్టకు చేర్చారు. ఇలా ఓవైపు వనప్రవేశ పూజలు జరుగుతుండగానే గిరిజన సంప్రదాయం ప్రకారం.. సమ్మక్క గద్దెలపై భక్తులు సమర్పించిన చీరసారెలు, బంగారం, పసుపు కుంకుమలను స్థానికులు తీసుకునే కార్యక్రమం జరిగింది. బయటి ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కూడా ఈ ప్రసాదాన్ని తీసుకునేందుకు పోటీపడ్డారు. దీనితో ఒక్కసారిగా గద్దెల ప్రాంగణమంతా - మిగతా 2వ పేజీలో

# 'ధరణి' దరఖాస్తులను పరిష్కరించండి



- తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రత్యేక హెల్ప్ డెస్కల ఏర్పాటు
- ధరణి పోర్టల్ సమీక్షలో అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు
- ఆర్‌వోఆర్ చట్టంలోనే లోపాలు ఉన్నాయని నివేదించిన ధరణి కమిటీ
- వీలుంటే చట్టసవరణ చేద్దామని లేదంటే కొత్త చట్టం తెద్దామన్న సీఎం
- ధరణి పోర్టల్‌ను నిర్వహిస్తున్న ప్రైవేటు ఏజెన్సీపై సమగ్ర విచారణకు ఆదేశం

**హైదరాబాద్:** 'ధరణి'పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న 2.45లక్షల దరఖాస్తుల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ధరణిపై ఏర్పాటైన కమిటీ చేసిన సూచనలకు అనుగుణంగా విధివిధానాలను రూపొందించాలని, రైతులు ఇబ్బందిపడకుండా దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని స్పష్టం చేశారు. తహసీల్దార్ కార్యాలయాల స్థాయిలో మార్చి తొలివారంలోనే దరఖాస్తుల పరిష్కారానికి వీలుగా ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ ఉన్నతాధికారులను ఆదేశించారు. శనివారం సీఎం రేవంత్ రాష్ట్ర సచివాలయంలో ధరణి పోర్టల్‌పై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ధరణి కమిటీ సభ్యులు ఎం.కోదండరెడ్డి, ఎం.సునీల్‌కుమార్, రేమండ్ పీటర్, నవీన్ మిట్టల్, మధుసూదన్, రాష్ట్ర ప్రభుత్వ సీఎస్ శాంతికుమారి, సీఎం ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎంఆర్వో ప్రాజెక్టు డైరెక్టర్ వి.లచ్చిరెడ్డి తదితరులు సమావేశంలో - మిగతా 2వ పేజీలో

## గొర్రెల పంపిణీ ఉంటుందా? లేదా?

స్పష్టత కోరుతూ ప్రభుత్వానికి పశు సంవర్ధకశాఖ లేఖ

**హైదరాబాద్:** రాష్ట్రంలో రెండో విడత గొర్రెల పంపిణీ విషయంలో సందిగ్ధత ఏర్పడిన నేపథ్యంలో ఈ పథకం కొన సాగుతుందా? లేదా? అనే దానిపై స్పష్టత కోరుతూ ప్రభు త్వానికి పశుసంవర్ధకశాఖ శనివారం లేఖ రాసింది. ఈ పథకంలో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు, డీడీలు చెల్లించిన లబ్ధిదారులు ఆందోళనలు నిర్వహిస్తున్న క్రమంలో ఈ అంశంపై ఏ విధంగా వ్యవహరించాలనే దానిపై ప్రభుత్వ నిర్ణయాన్ని వెల్లడించాలని సంబంధిత శాఖ కోరింది.

## ఐదెకరాలా.. పదెకరాలా?

- రైతు భరోసాకు సీలింగ్ పెట్టే యోచనలో సర్కారు
- ఐదెకరాలకే పరిమితం చేయాలని అధికారుల సూచన
- మార్గదర్శకాల రూపకల్పనలో అధికారులు బిజీ..
- త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక
- సర్కారు నిర్ణయం ఆధారంగా వచ్చే రైతు భరోసా!

2లో

వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం, ఫిబ్రవరి 25, 2024

## ‘హత్యలు చేయటమే ఇందిరమ్మ రాజ్యమా?’



**హైదరాబాద్:** తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం కొనసాగుతుంది అని కాంగ్రెస్ చెప్తోందని, నిజంగానే ఇందిరమ్మ రాజ్యం వచ్చింది.. ప్రశ్నిస్తే దాడులు, నిర్బంధాలు, ఎదురిస్తే కేసులు పెడుతున్నారని బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ మండిపడ్డారు. ఆయన శనివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ‘జర్నలిస్ట్ శంకర్‌పైన దాడి చేసి హత్య చేసే ప్రయత్నం చేశారు. సాయి రామ్ రెడ్డి హస్తినాపురం కాంగ్రెస్ ప్రెసిడెంట్‌కి చెందిన అనుచరుడు. పథకం ప్రకారం శంకర్‌ను చంపాలని చూశారు. గొడవపడినట్టు ఇద్దరు మహిళలను పెట్టి పథకం ప్రకారం చేశారు. పాశవికంగా శంకర్‌పై దాడి జరిగింది. ఈ దాడిని అందరూ ఖండించాలి. ఇచ్చిన హామీలపై ప్రశ్నిస్తే దాడులు చేస్తారా?. అక్షరంతో ప్రశ్నిస్తే అయుధంతో దాడులు చేస్తారా?. హత్యలు చేయటమే ఇందిరమ్మ రాజ్యమా?’అని బాల్క సుమన్ ప్రశ్నించారు.

**తెలంగాణలో ఎమర్జెన్సీని తలపిస్తోంది: క్రాంతి మాజీ ఎమ్మెల్యే**

‘ఇది ప్రజా పాలన లాగా లేదు, ప్రతీకారంతో జరుగుతున్న పాలన లాగా కనిపిస్తుంది. సీఎం రేవంత్‌రెడ్డి తన ప్రమేయం లేకుండా తెలంగాణ వచ్చిందనే ప్రతీకారం ఉన్నట్టు ఉంది. అనేక మందిపై కేసులు నమోదు చేస్తున్నారు. ప్రజలు ఇలాంటి దాడులు గమనించాలి. ప్రజలకు సుపరిపాలన అందించే ఉద్దేశ్యం లేదు. ఇలాంటి దాడులను ఖండిస్తున్నాం’అని క్రాంతి మండిపడ్డారు.

## ప్రేమవేధింపులకు విద్యార్థిని బలి



**యాచారం:** ప్రేమపేరుతో పెడుతున్న వేధింపులను భరించలేక ఓ పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన శుక్రవారం రంగారెడ్డి జిల్లాలో చోటుచేసుకుంది. గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐ నరేశ్, బాధిత కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... యాచారం మండలం ఆకులమైలారం గ్రామానికి చెందిన గుత్తి జంగయ్య, పద్మ దంపతుల కూతురు నవ్య(14) కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతోంది. ఇదే గ్రామానికి చెందిన తోటి విద్యార్థి కొమ్మగోని నందీశ్వర్ తనను ప్రేమించాలని నవ్యను కొద్దికాలంగా వేధిస్తున్నాడు. ఈ విషయాన్ని ఆరునెలల క్రితమే బాలిక తన కుటుంబసభ్యులకు చెప్పడంతో నందీశ్వర్‌ను హెచ్చరించారు. ఆ తర్వాత కొద్దిరోజులకు మళ్లీ వెంటపడటం ప్రారంభించాడు. బాలిక ఇంటి చుట్టూ తిరుగుతూ మానసికంగా ఇబ్బంది పెడుతున్నాడు. ఇదే గ్రామానికి చెందిన క్లాస్‌మేట్ రాజేశ్‌తోపాటు మరోతోటి విద్యార్థిని సహకారంతో ఇన్‌స్ట్రాగామ్(బాలిక కుటుంబసభ్యుల ఫోను)లో నవ్యను వేధిస్తున్నాడు. దీంతో మనస్తాపానికి గురైన బాలిక శుక్రవారం సాయంత్రం పాఠశాల నుంచి వచ్చి ఇంట్లోని సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుంది. వ్యవసాయ పనులు ముగించుకుని రాత్రి ఏడు గంటల ప్రాంతంలో ఇంటికి చేరిన తల్లిదండ్రులు తలుపులు తెరిచి చూసేసరికి చీరతో ఉరేసుకుని కనిపించింది. నవ్య తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. బాలిక ఆత్మహత్యకు కారణంగా భావిస్తున్న ముగ్గురు విద్యార్థులను పిలిచి విచారిస్తున్నారు. బాలిక మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## తెలంగాణలో రూ.621 కోట్ల రైల్వే అభివృద్ధి పనులు

### రేపు జాతికి అంకితం చేయనున్న ప్రధాని మోదీ

### 15 అమృత్ భారత్ స్టేషన్లు, 17 రైల్ ఫ్లైఓవర్ శ్రీకారం

### ప్రధాని మోదీ, రైల్వే మంత్రికి కిషన్‌రెడ్డి ధన్యవాదాలు

**న్యూఢిల్లీ:** తెలంగాణలో రూ.621 కోట్ల విలువ చేసే పలు రైల్వే అభివృద్ధి పనులకు ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన, ప్రారంబోత్సవం చేయనున్నారు. ఈ నెల 26న దేశవ్యాప్తంగా 500కు పైగా అమృత్ భారత్ స్టేషన్లు, దాదాపు 1,500 రైల్ ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లలో నిర్మాణం పూర్తయిన వాటిని జాతికి అంకితం చేయనుండగా, కొత్తవాటికి భూమిపూజ చేయనున్నారు. అందులో తెలంగాణలో రూ.230 కోట్లకు పైగా నిధులతో 15 అమృత్ భారత్ స్టేషన్లు, రూ.169 కోట్లకు పైగా నిధులతో నిర్మించనున్న 17 రైల్ ఫ్లైఓవర్, అండర్ పాస్‌లకు ప్రధాని భూమి పూజ చేయనున్నారు. వీటితోపాటు రూ.221.18 కోట్లతో పూర్తి చేసిన మరో 32 రైల్ ఫ్లై ఓవర్, రైల్ అండర్ పాస్‌లను మోదీ జాతికి అంకితం చేయనున్నారు.

**17 రైల్వే ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణం:** అమృత్ భారత్ స్టేషన్లతో పాటు మోదీ రాష్ట్రంలో రూ.169 కోట్లకు పైగా నిధులతో నిర్మించనున్న ఒక రైల్ ఫ్లై ఓవర్‌కు, 16 రైల్ అండర్ పాస్‌లకు కూడా శంకుస్థాపన చేయనున్నారు. అందులో హైదరాబాద్ డివిజన్‌లోని బోధన్ వద్ద రైల్ ఫ్లై ఓవర్, మేళ్ల చెరువు, కురుమూర్తి వద్ద రెండు రైల్ అండర్ పాస్‌లు, చిలకమర్రి, గౌడవల్లి, కీసర, రామాంతపూర్, పాలాట, కూచవరం వద్ద, మదనపూర్, గద్వాల్ వద్ద రైల్ అండర్ పాస్‌లు... సికింద్రాబాద్ డివిజన్‌లోని కురచపల్లి, వెలమల, చాగల్ వద్ద రైల్ అండర్ పాస్‌లు, గుంతకల్ డివిజన్‌లోని నారాయణపేట వద్ద రైల్ అండర్ పాస్‌ల నిర్మాణం జరగనుంది.

**మోదీ, రైల్వేమంత్రికి ధన్యవాదాలు: కిషన్‌రెడ్డి**

రాష్ట్రంలో రైల్వేల అభివృద్ధికి పెద్ద ఎత్తున సహకరించడంపై ప్రధాని మోదీ, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌లకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఇంతవరకూ ఎలాంటి రైలు సౌకర్యం లేని మెదక్, సిద్ధిపేట వంటి ప్రాంతాలకు కొత్తగా రైలు సౌకర్యం అందుబాటులోకి వచ్చిందని, ఆదాయపరంగా అనుకూలం కాకపోయినా మల్లన్న భక్తుల కోసం కొమురవెల్లిలో నూతన రైల్వే హాల్ట్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

**మార్చిలో చర్లపల్లి రైల్వే టర్మి నల్ ప్రారంభం:** చర్లపల్లి రైల్వే టర్మి నల్ మార్చిలో అందుబాటులోకి రానుందని దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ తెలిపారు. టర్మినల్ పనులు చివరిదశలో ఉన్నాయని చెప్పారు. ఈ టర్మి నల్ అప్రోచ్ రోడ్డును విస్తరించడంతోపాటు టర్మి నల్‌కు చేరేందుకు అవసరమైన బస్సుల ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చిస్తున్నామన్నారు.

## వనం చేరిన సమ్మక్క..

(మొదటి పేజీ తరువాయి)

కోలాహలంగా మారింది.

**కన్నెపల్లికి సారలమ్మ..:** సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్య, ఇతర వడ్డెలు సారలమ్మ గద్దె వద్ద గిరిజన సంప్రదాయం ప్రకారం రహస్య పూజలు నిర్వహించారు. గద్దెలపై ఉన్న సారలమ్మ రూపాన్ని కాక సారయ్య నేతృత్వంలోని పూజారుల బృందం కన్నెపల్లికి తీసుకెళ్లింది. గద్దెపై ప్రతిష్టించిన మొంటె (వెదురుబుట్ట)ను తీసుకుని జంపన్న వాగు మీదుగా కన్నెపల్లికి చేర్చారు. ఈ సమయంలో భక్తులు పూజారులను తాకడానికి ప్రయత్నించారు. మరోవైపు గోవిందరా జులు, పగిడిద్దరాజుల గద్దెల వద్ద కూడా చివరిరోజు పూజలు జరిగాయి. ఊరేగింపుగా పగిడిద్దరాజును మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్లకు.. గోవిందరాజులును ఏటూరునాగారం మండలం కొండాయికి తీసుకెళ్లారు. కాగా గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి దేవతల వనప్రవేశ సమయంలోనూ భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చి మొక్కులు సమర్పించుకున్నారు. దేవతల వనప్రవేశంతో మేడారం మహా జాతర ముగిసిందని ములుగు జిల్లా కలెక్టర్ త్రిపాఠి ప్రకటించారు.

# ‘ధరణి’ దరఖాస్తులను పరిష్కరించండి

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధరణి కమిటీ ప్రాథమిక నివేదికను అందజేయగా.. కమిటీ సభ్యుడు రేమండ్ పీటర్ ఆ వివరాలతో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

**ఆర్‌వోఆర్ చట్టంలోనే లోపాలు..:** రాష్ట్రంలో 2020లో అమల్లోకి వచ్చిన కొత్త ఆర్‌వోఆర్ చట్టంలోనే లోపాలున్నాయని, ఆ చట్టమే అన్ని అనర్థాలకు మూలమని ధరణి కమిటీ సభ్యులు ప్రాథమిక నివేదికలో పేర్కొన్నారు. మూడు నెలల్లో హడావుడిగా చేపట్టిన భూరికార్డుల ప్రక్షాళనతో చిక్కులు వచ్చాయని, ఆ రికార్డులనే ప్రామాణికంగా తీసుకోవడంతో భూసమస్యలు, భూరికార్డుల వివాదాలు ఎక్కువయ్యాయని వివరించారు. లక్షలాదిగా సమస్యలు పేరుకుపోయాయని, రికార్డుల్లో చిన్న అక్షర దోషమున్నా సవరించుకునేందుకు జిల్లా కలెక్టర్ వరకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ధరణి పోర్టల్‌లో 35 మాడ్యూల్స్ ఉన్నా.. ఎలాంటి సమస్యకు ఏ మాడ్యూల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలనే అవగాహన లేక రైతులు ఇబ్బంది పడు తున్నారని సీఎంకు వివరించారు. ఇప్పటికే లక్షలాది మంది రైతులు పెట్టుకున్న దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయని.. దరఖాస్తు చేసుకున్న ప్రతిసారీ వెయ్యి రూపాయలు ఫీజు చెల్లించాల్సి రావడం రైతులకు భారంగా మారిందని తెలిపారు. ప్రస్తుత ధరణి పోర్టల్‌ను రైతులకు ఇబ్బంది లేకుండా మార్చాలంటే.. కొత్త ఆర్‌వోఆర్ చట్టాన్ని సవరించాలని, లేదా మరో కొత్త చట్టాన్ని తీసుకురావాల్సిం దేనని స్పష్టం చేశారు. కాగా.. రిజిస్ట్రేషన్లు, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయ లోపంతో.. నిషేధిత జాబితాలోని భూముల క్రయవిక్రయ లావాదేవీలు జరగడం, ఈ రికార్డుల ఆధారంగా రైతుబంధు జమచేయడంతో జరిగిన కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అంశాలపైనా సమావేశంలో చర్చించినట్టు తెలిసింది.

**తుది నివేదిక ఆధారంగా శాశ్వత చర్యలు:** వీలును బట్టి కొత్త ఆర్‌వోఆర్ చట్టానికి సవరణలు చేద్దామని.. లేదంటే మరో కొత్త చట్టం తీసుకువచ్చే అంశాన్ని పరిశీలిద్దామని సమీక్షలో సీఎం రేవంత్ చెప్పారు. ధరణి కమిటీ ఇచ్చే తుది నివేదిక ఆధారంగానే భూముల సమస్యలపై శాశ్వత పరిష్కార చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పుడున్న సమస్యల పరిష్కారం కోసం తీసుకునే నిర్ణయాలతో.. భవిష్యత్తులో కొత్త సమస్యలు రాకూడదన్నారు. ఎలాంటి భూవివాదాలు, కొత్త



చిక్కులు లేకుండా దోషరహితంగా భూరికార్డులు తయారు చేసేలా చర్యలు తీసుకుందామన్నారు. ఇందుకోసం లోతు గా అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఇదే సమయంలో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు.

**ఎన్‌ఐసీకా... సీజీజీకా?:** సమీక్షలో భాగంగా ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్య తలను ఎవరికి అప్పగించాలన్న అంశంపైనా చర్చ జరిగింది. ప్రస్తుతం పోర్టల్‌ను నిర్వహిస్తున్న ప్రైవే టు ఏజెన్సీ కాలపరిమితి కూడా ముగుస్తున్న నేపథ్యంలో.. నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్‌ఐసీ) లేదా సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ)కు అప్పగించే విషయాన్ని పరిశీలిం చాలని అధికారులను సీఎం ఆదేశించినట్టు సమాచారం. ధరణి పార్ట్–బీలో చేర్చిన 13.5లక్షల ఎకరాల భూముల విషయంపైనా సమీక్షలో చర్చించారు. ఈ భూముల సమస్య ను పరిష్కరించేందుకు మార్గదర్శకాలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.

**ఎట్లా పరిష్కరిస్తారు?:** ప్రతి తహసీల్దార్ కార్యాలయంలో అగ్రికల్చర్ ఆఫీసర్, పారాలీగల్ వలంటీర్, ఒక సర్వేయర్‌తో ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేస్తారు. ఆ హెల్ప్‌డెస్క్ సదరు మండలం పరిధిలోని ధరణి దరఖాస్తులన్నింటినీ పరిశీలించి నివేదిక ఇస్తుంది. తహసీల్దార్లు ఆ నివేదిక మేరకు తమ స్థాయిలో సమస్యలను వెంటనే పరిష్కరిస్తారు. లేకుంటే ఉన్నతాధికారులకు (ఆర్డీవోలు/కలెక్టర్లకు) సిఫార్సు చేస్తారు. ఇందుకు సంబంధించిన సర్క్యులర్ ఒకట్రెండు రోజుల్లో విడుదల చేయనున్నట్టు అధికారులు తెలిపారు.

**గోప్యంగా ఉండాల్సిన వివరాలు.. ప్రైవేటుకు ఎలా?**

సమీక్షలో భాగంగా ధరణి పోర్టల్‌ను నిర్వహిస్తున్న ప్రైవేటు ఏజెన్సీ వ్యవహారశైలిపై చాలాసేపు చర్చ జరిగింది. బాధ్యతాయుతంగా నిర్వహించాల్సిన పోర్టల్‌ను ప్రైవేటు ఏజెన్సీలకు ఎందుకు అప్పగించాల్సి వచ్చిందని రెవెన్యూ ఉన్నతాధికారులను సీఎం రేవంత్ ప్రశ్నించారు. రాష్ట్రానికి చెందిన లక్షలాది మంది రైతుల భూరికార్డుల డేటా, వారి ఆధార్, బ్యాంకు ఖాతాల వివరాలు ప్రైవేటు ఏజెన్సీ చేతుల్లోకి.. తద్వారా విదేశీ కంపెనీల చేతుల్లోకి వెళ్లిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. అసలు భూరికార్డులు సురక్షితంగా ఉన్నట్టా లేనట్టా? డేటాకు భద్రత ఉందా అని నిలదీశారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ అధికారులు మాట్లాడుతూ.. టెక్నికల్, ఫైనాన్షియల్ బిడ్డింగ్‌ల ఆధారంగా అప్పటి ప్రభుత్వం ఐఎల్ఎఫ్ఎస్ కంపెనీకి ధరణి పోర్టల్ డిజైన్, డెవలప్‌మెంట్ బాధ్యతలను అప్పగించిందని వివరించారు. తర్వాత ఆ కంపెనీ దివాలా తీయడం, టెరాసిస్‌గా పేరు మార్చుకోవడం, డైరెక్టర్లు మారిపోవడం, ఆ తర్వాత మళ్లీ వాటాలు అమ్ముకుని ఫాల్కన్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీగా రూపాంతరం చెందడం వంటి పరిణామాలు జరిగాయని తెలిపారు. అయితే ఇలా బిడ్ దక్కించుకున్న కంపెనీ ఇష్టానుసారం పేర్లు మార్చుకుని కొత్త కంపెనీలను తెస్తే ప్రభుత్వం ఎలా అంగీకరించిందని రేవంత్ ప్రశ్నించారు. భూరికార్డుల డేటాను ప్రైవేటు సంస్థలకు అప్పగించేలా నిబంధనలు ఎక్కడున్నాయని రెవెన్యూ అధికారులను నిలదీశారు. రూ.116 కోట్లకు ధరణి పోర్టల్ నిర్వహణ టెండర్లు దక్కించుకున్న కంపెనీ.. తమ వాటాలను ఏకంగా రూ.1,200 కోట్లకు అమ్ముకోవడం విస్మయం కలిగించిందన్నారు. రికార్డులు వారి వద్దే ఉన్నందున విలువైన భూముల యజమానుల పేర్లు మార్చుకోలేదని గ్యారంటీ ఏమిటని ప్రశ్నించారు. అర్ధరాత్రి కూడా భూముల రిజిస్ట్రేషన్లు జరిగినట్టు గతంలో ఫిర్యాదులు వచ్చాయని గుర్తు చేశారు. అసలు ధరణి పోర్టల్ నిర్వహణపై ప్రభుత్వానికి, రెవెన్యూ శాఖకు నియంత్రణ ఉందా? అని ప్రశ్నించారు. ఈ అంశాలన్నింటి నేపథ్యంలో సదరు ప్రైవేట్ ఏజెన్సీపై సమగ్ర విచారణ జరిపించాలని అధికారులను సీఎం ఆదేశించారు.

## ‘యాదాద్రి’ని త్వరగా పూర్తి చేయండి



### పెరుగుతున్న ప్రాజెక్టు అంచనాతో ఖజానాపై భారం

### పనుల్లో నిర్లక్ష్యం సహించం.. ఉన్నతస్థాయి సమీక్షలో భట్టి

**నల్గొండ – హుజూర్‌నగర్, మేళ్లచెరువు:** యాదాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రాన్ని (వైటీపీఎస్) త్వరితగతిన పూర్తిచేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ప్రాజెక్టు అంచనా వ్యయం భారీగా పెరగడంతో రాష్ట్ర ఖజానాకు భారంగా మారిందన్నారు. గత ప్రభుత్వ ఆలోచనలు, పద్ధతులు మార్చుకోకపోతే ఇంజినీర్లు, అధికారులు ఇబ్బందులు పడతారని హెచ్చరించారు. ప్రాజెక్టును పూర్తిచేసేందుకు ఓ పాలసీని రూపొందించాలని ఉన్నతాధికారులు భావిస్తే అందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మహిళా సంఘాలకు తిరిగి వడ్డీలేని రుణాలను త్వరలోనే అందిస్తామని భట్టి పేర్కొన్నారు. శనివారం ఉదయం మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెంలో నిర్మిస్తున్న ప్రాజెక్టును సందర్శించారు. ఉన్నతాధికారులతో ప్రాజెక్టుపై సమీక్ష నిర్వహించారు. అనంతరం హుజూర్‌నగర్ నియోజకవర్గం చింతలపాలెం మండలం నక్కగూడెంలో రూ.37 కోట్ల అంచనాతో ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ, రూ.40 కోట్లతో రహదారి పనులు, దొండపాడులో రూ.400 కోట్లతో నిర్మించబోయే ఓ ప్రైవేటు పరిశ్రమకు శంకుస్థాపన చేశారు. సమీక్ష సమావేశంలో భట్టి మాట్లాడుతూ ‘ప్రపంచం అంతా పునరుత్పాదక విద్యుత్తు రంగాలైన సోలార్, హైడ్రో, విండ్, గ్రీన్ ఎనర్జీ వైపు వెళుతుంటే గత ప్రభుత్వం థర్మల్ వైపు మొగ్గు చూపింది. యాదాద్రి పనులను చేపట్టిన ప్రభుత్వరంగ సంస్థ బీహెచ్ఈఎల్ (భెల్) ఈ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయకుంటే చెడ్డపేరు వస్తుంది’ అని అన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. వైటీపీఎస్ ప్రాజెక్టు నిర్మాణానికి తీసుకున్న రుణాలు, వాటి వడ్డీ రేట్లు ఎక్కువగా ఉంటే తగ్గించేందుకు అధికారులు బ్యాంకులతో మాట్లాడాలన్నారు. గత పదేళ్ల భారాస పాలనలో ఇక్కడి ప్రజలు, రైతులు ఎంతో నష్టపోయారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో ప్రజాధనం దుబారా అయిందన్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించాల్సిన గత ప్రభుత్వం ప్రతి పనిలో కమీషన్ల కోసం కక్కుర్తి పడిందని మంత్రి కోమటిరెడ్డి ఆరోపించారు. అంతకుముందు వైటీపీఎస్ ప్రాజెక్టు పురోగతి పనులను జెన్‌కో సీఎండీ రిజ్వీ మంత్రులకు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మొత్తం అయిదు యూనిట్లను పూర్తి చేస్తామని తెలిపారు. సమావేశంలో నల్గొండ, సూర్యాపేట కలెక్టర్లు దాసరి హరిచందన, వెంకటరావు, ఎస్పీలు చందనాదీప్తి, రాహుల్ హెగ్డే, జెన్‌కో డైరెక్టర్ అజయ్, ఇంజినీరింగ్, అధికారులు పాల్గొన్నారు.

## ఐదెకరాలా.. పదెకరాలా?

**హైదరాబాద్:** రైతులకు పంట పెట్టుబడికోసం ఆర్థిక సాయం అందించే రైతుభరోసా (రైతుబంధు) పథకానికి సీలింగ్ విధించాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు తెలిసింది. ఈ సాయాన్ని ఐదెకరాలకా లేదా పదెకరాలకా.. ఎంతకు పరిమితం చేస్తే బాగుంటుందన్న దానిపై తర్జనభర్జన పడుతోంది. ఐదెకరాలకే పరిమితం చేస్తే బాగుంటుందని అధికారులు సూచిస్తున్నట్లు సమాచారం. అంతేగాకుండా ఆదాయ పన్ను చెల్లిస్తున్నవారు, రాజకీయ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సెలబ్రిటీలకు రైతుభరోసా ఇవ్వకూడదని భావిస్తున్నట్టు తెలిసింది. ఇటీవలి బడ్జెట్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధును పునఃసమీక్షిస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ పథకంతో అనర్హులు కూడా లబ్ధి పొందుతున్నారన్నది కొత్త సర్కారు ఉద్దేశం. దీనికి అనుగుణంగా ఇప్పటికే వ్యవసాయ శాఖ అధికారులు ఢిల్లీలోని ‘ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్’ను సంప్రదించారు. ఉపగ్రహ చిత్రాల ద్వారా సాగు, బీడు భూములను గుర్తించి.. ఆ వివరాల ఆధారంగా రైతు పెట్టుబడి సాయానికి పరిమితులు విధించనున్నారు. దీనిపై మార్గదర్శకాలను రూపొందించిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయం ఆధారంగా వచ్చే వానాకాలం సీజన్ నుంచి కొత్త మార్గదర్శకాల ప్రకారం రైతుభరోసా అమలులోకి రానుంది.

**ఇచ్చే మొత్తం పెంచి.. 90% మందికే ఇచ్చి..**

రైతుబంధు పథకం 2018 వానాకాలం సీజన్ నుంచి ప్రారంభమైన సంగతి తెలిసిందే. మొదట్లో ప్రతీ సీజన్‌కు ఎకరాకు రూ.4 వేల చొప్పున రైతులందరికీ ఇచ్చారు. ఇలా ఏడాదిలో రెండు సీజన్లకు కలిపి ఎకరానికి రూ.8 వేల చొప్పున అందేవి. తర్వాత ఈ సొమ్మును ప్రభుత్వం సీజన్‌కు రూ.5 వేల చొప్పున ఏడాదికి రూ. 10 వేలు చేసింది. అంటే రెండు సీజన్లు కలిపి 1.52 కోట్ల ఎకరాలకు చెందిన 68.99 లక్షల మంది రైతులకు ఏటా సుమారు రూ.15,250 కోట్లు అందజేశారు. కాంగ్రెస్ సర్కారు రైతుభరోసా కింద ఎకరాకు ఏటా రూ.15 వేలు ఇస్తామని ప్రకటించింది. ఈ లెక్కన 1.52 కోట్ల ఎకరాలకు సంబంధించి రూ.22,800 కోట్లు అవుతుంది. అలాకాకుండా ఐదెకరాలలోపు భూమి ఉన్న రైతులనే పరిగణనలోకి తీసుకుంటే.. పెట్టుబడి సాయం అందుకుంటున్న రైతుల్లో వారు 62.34 లక్షల మంది ఉన్నారు.

## మల్కాజిగిరి బరిలో ఈటల?

### 8 ఎంపీ సీట్లలో అభ్యర్థిత్వాలపై ఏకాభిప్రాయం..

### వీటిలో మూడు చోట్ల సిట్టింగ్‌లే ఖరారు!

### రాష్ట్ర ముఖ్య నేతలతో నడ్డా, అమిత్ షా కీలక భేటీ

### పార్టీ భేటీలో 8–9 పేర్లు ప్రకటించే అవకాశం

**న్యూఢిల్లీ/హైదరాబాద్:** సార్వత్రిక ఎన్నికల సంసిద్ధతలో భాగంగా బీజేపీ కోర్ కమిటీ తెలంగాణలో పార్టీ బలాబలాలపై రాష్ట్ర నాయకత్వంతో మేధోమథనం చేపట్టింది. పార్టీ లోక్‌సభ అభ్యర్థుల తొలి జాబితా విడుదలకు సంబంధించి కసరత్తు నిర్వహించింది. శనివారం ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జాతీయ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) బీఎల్ సంతోష్.. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి సహా ఇతర కీలక నేతలతో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రంలోని 17 లోక్‌సభ సీట్లలో పార్టీ పరిస్థితిపై నేతల అభిప్రాయాలు తీసుకున్నారు.

అభ్యుర్థుల ఎంపికపై ప్రాథమిక కసరత్తు పూర్తి చేసినట్లు పార్టీ వర్గాల విశ్వసనీయ సమాచారం. ముఖ్యంగా సికింద్రాబాద్–జి.కిషన్‌రెడ్డి, కరీంనగర్–బండి సంజయ్, నిజామాబాద్–ధర్మపురి అర్వింద్, మహబూబ్‌నగర్–డీకే అరుణ, చేవెళ్ల–కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మల్కాజిగిరి–ఈటల రాజేందర్, మెదక్–ఎం.రఘునందన్‌రావు, భువనగిరి–బూర నర్సయ్యగౌడ్ అభ్యర్థిత్వాలపై ఏకాభిప్రాయం వ్యక్తమైన ట్టుగా పార్టీ నాయకులు చెబుతున్నారు. ఆయా పేర్లకు నడ్డా, షా ఆమోదముద్ర వేసినట్లు సమాచారం.

ఇవి కాకుండా మరో రెండు సీట్లలోనూ విజయావకాశాలు మెండుగా ఉన్నా యని అంచనా వేస్తున్నట్లు తెలిసింది. ఈ నెల 29న జరిగే బీజేపీ పార్లమెంటరీ పార్టీ భేటీ తర్వాత 8 లేదా 9 స్థానాలకు అభ్యర్థులను అధికారికంగా ప్రకటించే అవకాశాలున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయోధ్యలో రామమందిర నిర్మాణం తర్వాత రాష్ట్రంలో పార్టీ గ్రాఫ్ పెరిగిందని, గతంలో ఓడిపోయిన స్థానాల్లో పార్టీ బలం పుంజుకుందని ఈ భేటీలో రాష్ట్ర నేతలు పార్టీ పెద్దలకు వివరించినట్లు సమాచారం. ఐకమత్యంతో పనిచేసి



రాష్ట్రంలోని 17 స్థానాల్లో విజయం సాధించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని వారు రాష్ట్ర నేతలకు దిశానిర్దేశం చేశారని తెలిసింది. ఈ సమావేశంలో పార్టీ నేతలు బండి సంజయ్, డా. కె.లక్ష్మణ్, డీకే అరుణ, ఈటల రాజేందర్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) చంద్రశేఖర్ తివారీ పాల్గొన్నారు.

**మెజారిటీ సీట్లు గెలుస్తాం: కె. లక్ష్మణ్**

లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో మెజారిటీ సీట్లు గెలుస్తామని.. గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డా. కె. లక్ష్మణ్ చెప్పారు. పార్టీ జాతీయ నేతలతో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో యాత్రలు, సభలపై అగ్రనేతలతో చర్చ జరిగిందని పేర్కొన్నారు.

# మున్నూరు కాపు కులస్తులకు ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**- తెలంగాణ మున్నూరు కాపు సంఘాలు**



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో 60 లక్షలకు పైగా ఉన్న మున్నూరు కాపు కులస్తులకు 5000 కోట్ల తో ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం రెండువేల కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని తెలంగాణ మున్నూరు కాపు సంఘాలు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. ఈ మేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మున్నూరు కాపు సంఘం డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షులు ఎడ్ల రవికుమార్, మున్నూరు కాపు యువత అధ్యక్షులు బండి సంజీవ్ తో కలిసి మాట్లాడారు.ప్రత్యేక తెలంగాణ సాధనలో ప్రముఖ పాత్ర వహించిన మున్నూరు కాపు కులస్తులకు గత పది సంవత్సరాలుగా ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయ సహకారాలు అంద లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని పొందుపరిచారని అందుకు తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘాలు కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తుందని తెలిపారు. రాబోయే ఎంపీ ఎలక్షన్ కన్నా ముందు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లాకు రెండు ఎకరాల భూమి, మూడు కోట్ల రూపాయలను కేటాయించి తమ జాతి విద్యార్థుల వసతి గృహాలు ఏర్పాటుకు సహకారం అందించాలని కోరారు. గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఆర్వీ మహేందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మున్నూరుకాపు సంఘం యువజన విభాగం అధ్యక్షులు బండి సంజీవ్ పటేల్, ఆరె దశరథం. పటేల్, తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి తేళ్ల హరికృష్ణ, కన్వీనర్ చింతపండు మహేందర్ పటేల్, మహిళా అధ్యక్షురాలు జొన్నల సురేఖ, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు బండారి లత, ఉమారాణి, సుకన్య పాల్గొన్నారు.

## ఏఈఈ పోస్టులు వేసి... పార్లమెంట్ ఎన్నికల కోడ్ రాకముందు అపాంట్మెంట్ ఆర్డర్స్ ఇవ్వాలి

**గాంధీ భవన్ వద్ద అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సెలెక్టెడ్ అభ్యర్థులు ఆందోళన**



నాంపల్లి : ఫిబ్రవరి 24 ( వాయిస్ టుడే): గాంధీ భవన్ వద్ద అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సెలెక్టెడ్ అభ్యర్థులు ఆందోళనకు దిగారు. హలో నిరుద్యోగి-ఛలో గాంధీ భవన్ పేరిట చేపట్టిన ఆందోళనలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అభ్యర్థులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రభుత్వం ఏఈఈ పోస్టులు వేసి... పార్లమెంట్ ఎన్నికల కోడ్ రాకముందు అపాంట్మెంట్ ఆర్డర్స్ ఇవ్వాలని డిమాండ్ చేసారు. 1540 మంది సెలెక్ట్ అయి ఆరు నెలలు అవుతున్న.....పోస్టింగ్ లు ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారంటూ ఆందోళన వ్యక్తం చేశారు. మిగతా అన్ని డిపార్ట్మెంట్లకు పోస్టింగ్లు ఇచ్చి మాకు ఇంకా ఇవ్వట్లేదని వాపోయారు. గతంలో పేపర్ లీకేజీ కారణంగా తాము ఇబ్బందులు పడ్డామని...తర్వాత కోర్టు కేసుల పేరిట కాలయాపన జరిగిదన్నారు. పరీక్ష రాసి రిజల్ట్ వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా టీఎస్పీఎస్సీ అధికారులు వేరిఫికేషన్ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమకు నియమకాపత్రాలు ఇవ్వాలంటూ... పీసీసీ అధికార ప్రతినిధి భవాని రెడ్డికి వినతిపత్రాన్ని అందించారు. ఈ సమస్యను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని భవాని రెడ్డి వారికి హామీ ఇవ్వడంతో... అభ్యర్థులు ఆందోళన విరమించారు. ఈ నిరసన కార్యక్రమంలో పృథ్వీ, మహేందర్ రెడ్డి, పవన్, అఖిల్, రాజు,దివ్య,వినయ్ లతోపాటు పలువురు ఏఈఈ అభ్యర్థులు పాల్గొన్నారు.

## దిల్ కుష్ నగర్ వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

**బాలానగర్ కార్పొరేటర్ శ్రీ ఆవుల రవీందర్ రెడ్డి**



బాలానగర్ :ఫిబ్రవరి 24(వాయిస్ టుడే): కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో అనేక సంవత్సరాల నుండి వరద ముంపు సమస్యకు స్ట్రాంగ్ వాటర్ డ్రైన్ నిర్మాణం ద్వారా శాశ్వత పరిష్కారం లభించనున్నట్టు బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన ఇంజనీరింగ్ అధికారులతో కలిసి బాలానగర్ పరిధిలోని దిల్ ఖుష్ నగర్ లో నూతనంగా చేపట్టిన నాలా అభివృద్ధి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని బస్తీలలో చేపట్టిన అభివృద్ధి పనులతో వాటి రూపు రేఖలు మారిపోయాయన్నారు. తమ బస్తీలలో నిర్మాణా పనులు ఎంతో అభివృద్ధి చెందుతాయని, తాము కలలో కూడా ఊహించలేదని స్థానికులు కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. డ్రైన్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా తుగు చర్యలు తీసుకోవాలని అధికారులను కార్పొరేటర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాలనీ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ మోసిన్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ జమీల్, జీహెచ్ఎంసీ డీ ఈ కేపీ బాలకిషన్, ఏఈ మహమ్మద్ రషీద్ తోపాటు టీఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి హమ్మద్ ఖాజా, స్థానిక నాయకులు మహమ్మద్ సలావుద్దీన్, మమ్మద్ ఫరూక్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మిక కుటుంబానికి కాంగ్రెస్ అండ



కూకట్పల్లి, ఫిబ్రవరి 24(వాయిస్ టుడే): కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన సెంట్రింగ్ కార్మికుడు జి. నారాయణ ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి తీవ్ర గాయాలతో కె పి హెచ్ బి కాలనీలోని సంఖ్యా హాస్పిటల్ లో చేరడం జరిగింది. దురదృష్టవశాత్తు బాధితుడు మృతి చెందడంతో విషయం తెలియడంతో శనివారం కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ కే పీ హెచ్ బి కాలనీలోని స్థానిక నాయకులను అక్కడికి పంపించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు నాయకులు శేరి సతీష్ రెడ్డి, కొప్పిశెట్టి దినేష్ కుమార్, బాధిత కుటుంబాలను పరామర్శించి, బిల్డర్ తో సంప్రదింపులు జరిపి రూ. 15 లక్షలు రూపాయలు బాధిత కుటుంబాలకు ఇప్పించే విధంగా చర్యలు తీసుకున్నారు. ఆపదలో ఉన్న తమను ఆదుకున్నందుకు కాంగ్రెస్ పార్టీ కి రుణపడి ఉంటామని బాధిత కుటుంబాలు తెలిపారు.

## ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు



కూకట్పల్లి , ఫిబ్రవరి 24(వాయిస్ టుడే): కూకట్ పల్లి పాపారాయుడు నగర్ లో గల శ్రీ సంజీవని ఆంజనేయ స్వామి దేవస్థానం ప్రథమ వార్షికోత్సవంలో శ్రీ సంజీవని ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ సభ్యుల ఆహ్వానంమేరకు శనివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీతా రామచంద్రస్వామి వార్ల కళ్యాణంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావును శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి భారీగా నిధులు

**నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి**

**ఈసీఐఎల్లో సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ మందుల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గం అభివృద్ధినే లక్ష్యంగా నిధులు కేటాయింపుతో పాటు పనులను చేపడుతున్నట్లుగా తెలిపారు. నియోజకవర్గంలోని జంక్షన్ల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులను కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఈసీఎల్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

ప్రభుత్వం వచ్చి రెండు నెలలు నిండక ముందే నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు దశల వారీగా వస్తున్నాయని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఇటీవలనే రూ. 10 కోట్ల నిధులను అభివృద్ధి పనుల కోసం కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పుడు నియోజకవర్గంలో ఉన్న అన్ని జంక్షన్ల అభివృద్ధి కోసం కూడా నిధులను మంజూరు చేసినట్లుగా చెప్పారు.

**జంక్షన్ల అభివృద్ధి కోసం మళ్లీ నిధులు**

ఈసీఐఎల్ జంక్షన్ కు రూ.1.05కోట్లు, రాధిక జంక్షన్ కు రూ.90లక్షలు, ఎన్. ఎఫ్. సి చౌరస్తాకు రూ.66లక్షలు, మల్లాపూర్ చౌరస్తాకు రూ.1.13కోట్లు, నాచారం జంక్షన్ రూ.55 లక్షలు చొప్పున నిధులు మంజూరు అయినట్టుగా చెప్పారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మార్పు మొదలైందన్నారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాప్రా ,చెర్లపల్లి కార్పొరేటర్లు స్వర్ణరాజ్ శివమణి ,బొంతు శ్రీదేవి,మాజీ కార్పొరేటర్ ధన్పల్ రెడ్డి ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాఘవ రెడ్డి,అంజి రెడ్డి,సింగి రెడ్డి వెంకట్ రెడ్డి ,పెద్ది సీను ,కృష్ణ రెడ్డి ,పెద్ది నాగరాజ్ ,ప్రసాద్ ,అజీజ్ ,విట్టల్ ,శివ ,పూర్ణ ,రాకేష్ ,రమాకాంత్ ,శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఇండియన్ జెమ్ అచీవర్స్ అవార్డు అందుకున్న యంగ్ డైరెక్టర్ సూర్య తేజ

సికింద్రాబాద్ , ఫిబ్రవరి 24 (వాయిస్ టుడే): సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం క్లాసిక్ గార్డెన్లో యష్ ఇంటర్నేషనల్ ఫ్యాషన్ వీక్ అట్టహాసంగా జరిగింది.ఈ ఫ్యాషన్ వీక్ లో భాగంగా మోడల్స్ అందాల ఆరబోత అందరినీ కనువిందు చేసింది. రంగు రంగుల మెరిసే వస్త్ర ధారణతో మోడల్స్ చేసిన రాంప్ వాక్ మంత్ర ముగ్ధుల్ని చేసింది. ఇండియన్ జెమ్ అచీవర్స్ అవార్డ్స్ 2024 కు కోసం ఎంపికైన యువతులు,మోడల్స్ చేసిన ఫ్యాషన్ షో అందరినీ అలరించింది. ఈ సందర్భంగా నిర్వాహకుడు యష్ రామ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఫ్యాషన్ షోలను నిర్వహిస్తున్నామని, హైదరాబాదులో జరుగుతున్న ఫ్యాషన్ వీక్ కోసం పది రాష్ట్రాల నుంచి 40 మంది మోడల్స్ వచ్చారని పేర్కొన్నారు. అలాగే డైరెక్షన్ రంగం లో బెస్ట్ డైరెక్టర్ గా సూర్య తేజ అవార్డు అందుకున్నాడు అయన ఇప్పటికే తెలుగు లో నాలుగు సినిమాలు చేసి కన్నడ రంగం లో కొత్త సినిమా మొదలు పెట్టాడు కన్నడ లో సినిమా తీస్తూ తెలుగు సహా మరియు నాలుగు భాషలో విడుదల చేస్తున్నారు అయన మీడియా మిత్రులతో మాట్లాడుతూ తనకు ఈ అవార్డు రావడం చాల సంతోషంగా ఉంది అని చెప్పుకోచ్చారు.



## ఆటం.. ఎల్ఈడి లైట్స్ స్టోర్స్ను ప్రారంభోత్సవం చేసిన మేయర్ జక్కా వెంకట్ రెడ్డి

వాయిస్ టుడే న్యూస్, ఫిబ్రవరి 24 మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్ సత్యనారాయణపురం నందు నూతనంగా ఏర్పాటు చేసిన “ఆటం ఎంటర్ప్రైజెస్ - ఎల్ ఈ డి లైట్స్ స్టోర్స్” షాప్ ను మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ బైటింటి శారదా ఈశ్వర్ రెడ్డి కలిసి ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో 3డివిజన్ మహిళా అధ్యక్షురాలు రూప, శ్రీనాథ్ రెడ్డి, పద్మారెడ్డి. తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ నియోజకవర్గంలోని ఎఎస్ రావు నగర్ డివిజన్ లో శనివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేకర్ రెడ్డితో కలిసి సీసీ రోడ్ పనులను ప్రారంభించారు. ఎంఎస్ రావు నగర్ హంజిబాబా కమ్యూనిటి హల్ దగ్గర సీసీ రోడ్ పనులు, రూ.51 లక్షల వ్యయంతో శ్రీనివాస్ నగర్ గ్రౌండ్ దగ్గర సీసీ రోడ్ పనులు, రూ.40లక్షల వ్యయంతో,అంజనా క్లాసిక్ ఒక వాలీ స్కూల్ దగ్గర సీసీ రోడ్ పనులు,రూ.64 లక్షల వ్యయంతో.ఈ పనులను ప్రారంబించారు.ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు,డివిజన్ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి,ముఖ్యనాయకులు,నాయకురాలు,కాలనీ వాసులు తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.



## గుర్రపు డెక్కను తొలగించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే బండారు చర్యలు

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- గత కొద్ది రోజులుగా నాచారంలో విపరీతమైన దోమలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం విధితమే. పటేల్ కుంట చెరువు హెచ్ఎంటి నగర్ చెరువులలో విపరీతంగా వచ్చి చేరిన గుర్రపు డెక్క ప్రతి సంవత్సరం గుర్రపు డెక్క తొలగింపు పనులు సకాలంలో చేసేవారు. కాని ఈ సంవత్సరం కొద్దిగా లేట్ కావడంతో గుర్రపు డెక్క చాలా ఎక్కువగా పెరిగింది. ఎట్టకేలకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ శాంతి సాయి జన శేఖర్ ప్రత్యేక చొరవతో అధికారులు సిబ్బంది పటేల్ కుంట చెరువు లోని గుర్రపు డెక్క దాదాపుగా తొలగించడం పూర్తయింది. తదనంతరం హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువులో ఉన్న గుర్రపు డెక్క తొలగింపు పనులు ప్రారంభిస్తామని కార్పొరేటర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ ఎంటమాలజీ రజిని ఎంటమాలజీ సూపర్వైజర్ నరసింహ బారసా నాయకులు సాయి జెన్ శేఖర్,కట్ట బుచ్చన్న గౌడ్,హరిప్రసాద్,జహంగీర్, హాజీ షేక్ అమీర్,సంతోష్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం, 25 ఫిబ్రవరి, 2024

## ద్వాదశ జ్యోతిర్లింగ 23వ శివపూజ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న భరత్ సింహ రెడ్డి



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఫిబ్రవరి 24) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 గాజులరామారం డివిజన్ పరిధి ఏచ్. ఎ. ఎల్ కాలనీ నల్లగుట్ట సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద దూదిమెట్ల సోమేశ్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ద్వాదశ జ్యోతిర్లింగ 23వ శివపూజ మహోత్సవ కార్యక్రమం లో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో 125 గాజులరామారం డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, సుధాకర్ గౌడ్, సమ్మయ్య, శివ యాదవ్, కూన మహేష్ గౌడ్, శ్రవణ్, మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## గుట్టుగా వ్యభిచారం.. రట్టు చేసిన ఆదిబట్ల పోలీసులు

ఇబ్రహీంపట్నం: ఫిబ్రవరి24(వాయిస్ టుడే) ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధి నాదర్గుల్ లో గుట్టుగా ఓ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్న జయశ్రీరెడ్డి అనే మహిళను అదుపులోకి తీసుకున్న పోలీసులు. విశ్వసనీయ సమాచారం అందుకున్న ఆదిబట్ల పోలీసులు, శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో సిబ్బందితో కలిసి నాదర్‌గుల్, వినాయక కాలనీలో వ్యభిచారం నడిపిస్తున్న ఓ ఇంటిపై దాడి చేయగా రెడ్ హ్యాండెడ్‌గా నిర్వాహకురాలు మరో ఇద్దరు పోలీసులకు పట్టుబడ్డాడు. నిర్వాహకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆదిభట్ల ఇన్ స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ఇలాంటి దుశ్చర్యలకు ఇంకెవరైన పాల్పడినట్లు అయితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతుందని హెచ్చరించారు.



## శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృదే ద్యేయం

**ప్రభుత్వ భూముల పరిరక్షణ బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుంది.**

**కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్**

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 24(వాయిస్ టుడే): శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములు, చెరువుల అన్యాక్రాంతం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చాలా స్పష్టమైన అవగాహన ఉందని, శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రతి డివిజన్ అభివృదే ద్యేయంగా ప్రతి అడుగు ముందుకు వేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. శనివారం అల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలోని శంశిగుడా, సాయి చరణ్ కాలనీ, శ్రీరాం నగర్,కృష్ణ వేణి కాలనీ,సాయి ప్రశాంత్ నగర్ కాలనీ ఇంద్రహిల్స్ లో నెలకొన్న వాటర్, డ్రైనేజ్, రోడ్, వీధి స్తంభాల సమస్యలపై స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ ప్రశాంతి,డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్, నాయకులు మనెపల్లి సాంబశివరావు, ప్రభాకర్, రూబెన్, గోపాల్, లింగం, సంగారెడ్డి, సుధాకర్,సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..



## ఆలయ ప్రథమ వార్షికోత్సవంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి

కూకట్పల్లి :ఫిబ్రవరి 24(వాయిస్ టుడే): పాపారాయుడు నగర్ లోని శ్రీ సంజీవ ఆంజనేయ స్వామి ఆలయ మొదటి వార్షికోత్సవ సందర్భంగా కమిటీ ఆహ్వాన మేరకు శనివారం పాపి రెడ్డి నగర్ కాంటేస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం నరసింగరావు, దొంతిరి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డితో పాటు పలువురి నాయకులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావు, భాస్కర్ రావు, మాదారం దేవేందర్రావు, తిరుపతిరావు, ఇతర కమిటీ సభ్యులు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లలకు వ్యాక్సిన్ క్యారిచేయాలని ఏఎన్ఎంల ఒత్తిడి

**పని భారం తగ్గించాలని ఆశా వర్కర్ల ఆవేదన**



బాలానగర్ : ఫిబ్రవరి 24(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ మండల పరిధిలోని ప్రైమరీ హెల్త్ సెంటర్ లో పనిచేస్తున్న ఏఎన్ఎమ్ లు చేయాల్సిన పనులను ఆశావర్కర్లతో వ్యాక్సిన్ క్యారియర్లను తీసుకెళ్లాలని ఏఎన్ఎమ్ లు వత్తిడి చేస్తున్నారని ఆశావర్కర్లు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారంలో రెండు సార్లు బుధ, శనివారాలలో మండల పరిధిలోని ఆశాలు పనిభారంతో పాటు వెట్టిచాకిరీ చేయిస్తున్నారని, ఆశాలపై ఏఎన్ఎమ్ ల వత్తిడి చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. ఏఎన్ ఎంలు చేయాల్సిన పనులను ఆశావర్కర్లే చేయాలని, దూరభారాన్ని బట్టి ఏఎన్ఎంలకు డబ్బులు ఇస్తారు. కానీ ఆశాలే వారి సొంత డబ్బులతో వ్యాక్సిన్ క్యారీయర్ లు పట్టుకుని వెళ్తున్నామన్నారు ఆశావర్కర్లు, ఏఎన్ఎంలను ప్రశ్నిస్తే జీతాలు, ఇన్సెటివ్ లను తగ్గిస్తామని బెదిరింపులు చేస్తున్నారని ఆశావర్కర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైద్యాధికారి, పీహెచ్ ఎన్ లకు చెప్పినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం లేదని ఆశావర్కర్లు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. అసలే చాలీచాలని వేతనాలతో నెలకు రూ. 9900 లకే పని చేస్తుంటే అదనంగా వ్యాక్సిన్ క్యారియర్లను తీసుకెళ్లాలని వత్తిడి చేస్తున్నారని పలువురు ఆశావర్కర్లు తమ ఆవేదనలను వెళ్లబోసు కుంటున్నారు. ఈ విషంలో వెంటనే ఉన్నతాధికారులు వ్యాక్సిన్ క్యారియర్లను ఆశా వర్కర్లు తీసుకెళ్ళొద్దని, ఏఎన్ఎమ్ లే పట్టుకుని వచ్చేలా అధికారులు తగుచర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఆర్థిక స్థోమత లేని నిరుపేద విద్యార్థుల చదువుకు సంస్థలు ముందుకు రావడం అభినందనీయం

**ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ**




శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 24(వాయిస్ టుడే): మియాపూర్ డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు ప్రైమరీ స్కూల్ లో చదువుతున్న విద్యార్థులకు సినాప్సిస్ సాఫ్ట్ వేర్ సంస్థ వారి సౌజన్యంతో నిర్మల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సోలార్ వ్యవస్థ, 3 అదనపు తరగతుల గదులు, సైన్స్ లాబ్ పరికరాలు, గ్రీన్ బోర్డ్ లను స్థానిక కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి శనివారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ సినాప్సిస్ సంస్థ వారు పేద విద్యార్థులకు, పేద ప్రజలకు సామజిక సేవ కార్యక్రమాలు చేయడం చాల అభినందనీయమని సమాజము కోసం ఎదో చేయాలనే తపన వలన సమాజ హితం సమాజ సేవలు చేయడం చాల గొప్ప విషయం అని, సినాప్సిస్ ఓదార్యం చాలా గొప్పది అని , ఆర్థిక స్థోమత లేని పేద విద్యార్థుల చదువుకు ఎటువంటి ఆటంకం కలగకుడదనే ఉద్దేశ్యంతో సినాప్సిస్ సంస్థ వారు ఎంతో ఓదార్యం తో పేద విద్యార్థులకు మేలు కలిగే విధంగా పాఠశాల ప్రాంగణంలో సోలార్ వ్యవస్థ ను 3 అదనపు తరగతుల గదుల నిర్మాణం చేపట్టడం జరిగినది అని, సైన్స్ ల్యాబ్ పరికరాలు,అన్ని తరగతి గదులలో కొత్త గ్రీన్ బోర్డు లు ఏర్పాటు చేయడం, వితరణ గా ఇవ్వడం చాలా గొప్ప విషయం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. వీటిని చక్కగా సద్వినియోగ పర్చుకొని మంచిగా చదివి తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అదేవిధంగా సినాప్సిస్ సంస్త వారు ఎంతో సహృదయం తో, సామాజిక దృక్పథంతో సి ఎస్ ఆర్ ఫండ్ కింద పేద విద్యార్థులకు చక్కటి మౌలిక వసతులు వితరణ ఇవ్వడం చాలా గొప్ప విషయం అని వారి ఉదరత కు చాలా అభినందనియం అని,ఎమ్మెల్యే గాంధీ సినాప్సిస్ సంస్థ వారిని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ప్రతి ఒక్కరు సమాజం కొరకు చేయూతనందించాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. సామాజిక దృక్పథంతో సమాజ సేవచేయడానికి ముందుకురావడం చాలా అభినందించ దగ్గ విషయం అని,ప్రతి ఒక్కరు సినాప్సిస్ సంస్థ ను ఆదర్శంగా తీసుకోవాలని, వీరు ఎంతో మందికి ఆదర్శప్రాయులుగా నిలిచారని ,సమాజం పట్ల సేవ చేయాలనే తపన సేవ చేయడానికి సినాప్సిస్ సంస్థ వారిని ఎల్లవేళలా ముందు ఉంటారని ఎమ్మెల్యే గాంధీ కొనియాడారు. నాయకులు కూడా తమ ప్రాంత పరిధిలోని ప్రభుత్వ పాఠశాల లకు ఎదో ఒక రూపంలో సహాయం చేస్తూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి లో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గాంధీ పిలుపునిచ్చారు. నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి అని ఎమ్మెల్యే గాంధీ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సినాప్సిస్ సంస్థ సీనియర్ డైరెక్టర్ నరేంద్ర, సీనియర్ మేనేజర్ నర్సింహ, నిర్మాణ్ సంస్థ కో ఆర్డినేటర్ అనురాధ, భార్గవ రామ్, భగవాన్, ప్రధానోపాధ్యాయురాలు వసుంధర దేవి , ఉపాధ్యాయులు బాల్ రెడ్డి ,మదన్ మోహన్ సత్యనారాయణరావు, వీణ ,గౌసియా, మరియు మియాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కిరణ్ యాదవ్, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రసాద్, చంద్రిక ప్రసాద్,మహేందర్ ముదిరాజ్, మహమ్మద్ ఖాజా ,స్వరూప, ముజీబ్, రోషన్, తిమ్మరాజు, శ్రీ శైలం, రామకృష్ణ,గోల్కొండ రాజు,సాయి, శివ ముదిరాజ్, నరేష్ , చిరు, బాబు రావు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికంగా వెనుకబడిన అభ్యర్థులకు యస్.సి. స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత కోచింగ్

రంగారెడ్డి జిల్లా/ఇబ్రహీంపట్నం: ఫిబ్రవరి24(వాయిస్ టుడే) తెలంగాణా యస్.సి. స్టడీ సర్కిల్, రంగారెడ్డి జిల్లా యందు రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాదు మరియు హైదరాబాద్ జిల్లాలలోని (100) మంది షెడ్యూల్డ్ కులాల/ షెడ్యూల్డ్ తెగల/వెనుకబడిన తరగతుల/ఆర్థికంగా వెనుకబడిన అభ్యర్థుల నుండి కోచింగ్ ప్రోగ్రాం కొరకు తేది 18-03-2024 నుండి తేది 17-08-2024 వరకు బ్యాంకింగ్, అర్.ఆర్.బి., మరియు యస్.యస్.సి. సహా ఫౌండేషన్ కోర్సులలో 5 నెలల ఉచిత శిక్షణ ప్రవేశము కొరకు డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. తల్లిదండ్రుల వార్షిక ఆదాయము రూ.3,00,000/- లకు మించని వారు అర్హులు. గతములో మా స్టడీ సర్కిల్ ద్వారా కోచింగ్ తీసుకున్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకొనుటకు అనర్హులు.

అభ్యర్థులు తేది 23-02-2024 నుండి తేది 06-03-2024 వరకు ఈ వెబ్ సైట్ www.tsstudycircle.co.in ద్వారా దరఖాస్తు చేసుకొనవలెను. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు తేది 10-03-2024 న ఉదయం 11.00 గం.ల నుండి మద్యాహ్నం 1.00 గం.ల మధ్య అర్హత పరీక్ష నిర్వహించబడును. పరీక్ష ద్వారా ఎంపిక చేయబడ్డ అభ్యర్థులకు (5) నెలల ఉచిత శిక్షణతోపాటు ఉచిత హాస్టల్ వసతి, ప్రభుత్వ వసతి గృహము, నాదర్ గుల్ గ్రామము, బాలాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా యందు కల్పించబడును. అభ్యర్థులు వివరముల కొరకు ఉపసంచాలకులు, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి, కొంగరకలాన్, ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి జిల్లా, సెల్ నం. 9440521419 & 7997859650 సంప్రదించగలరు

## హైదరాబాదు పబ్లిక్ స్కూల్ ప్రవేశం కొరకు దరఖాస్తు

రంగారెడ్డి జిల్లా/ఇబ్రహీంపట్నం: ఫిబ్రవరి24(వాయిస్ టుడే) హైదరాబాదు పబ్లిక్ స్కూల్ బేగంపేట మరియు రామంతాపూర్ యందు 1వ తరగతి ప్రవేశము కొరకు షెడ్యూల్డ్ కులాల బాల బాలికల నుండి 2024-25 విద్యా సంవత్సరమునకు దరఖాస్తు ఫారములు తేది 24-02-2024 నుండి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయము, రంగారెడ్డి జిల్లా వారి కార్యాలయములో ఉచితముగా పొందవచ్చును. పూర్తి చేసిన దరఖాస్తులు తేది 12-03-2024 సాయంత్రము గం.3.00 లలోపు సమర్పించవలెను. తదుపరి చేరిన దరఖాస్తులు. అంగీకరింపబడవు. అర్హులైన దరఖాస్తుదారులకు తేది 15-03-2024 రోజున సాయంత్రము గం.4.00. లకు జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్ నందు లాటరీ పద్ధతి ద్వారా (2) ఇద్దరు విద్యార్థులను బేగంపేట స్కూలు నందు ప్రవేశము కొరకు మరియు (1) విద్యార్థిని రామంతాపూర్ పబ్లిక్ స్కూలు నందు ప్రవేశము కొరకు ఎంపిక చేయబడును.



## ద్వాదశ జ్యోతిర్లింగ 23వ శివ పూజా మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వివేకానంద

**"శివనామస్మరణ"తో మార్మోగిన నల్లగుట్ట**

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఫిబ్రవరి 24) : 125-గాజుల రామారం డివిజన్ నల్లగుట్ట శ్రీ భ్రమరాంభ మల్లికార్జున దేవస్థానం (చిన్న శ్రీశైలం) ఆవరణలో దూదిమెట్ల సోమేశ్ యాదవ్ శివ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ద్వాదశ జ్యోతిర్లింగ 23వ శివ పూజా మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ శివుడి ఆజ్ఞ లేనిది చీమైనా కుట్టదని, ఆ దేవదేవుడి కరుణా కటాక్షాలతో గత 23 సంవత్సరాలుగా నిర్విరామంగా శివ మహా పడిపూజ కార్యక్రమం ఇంతటి వైభవోపేతంగా నిర్వహించడం ఎంతో సంతోషకరమని, ఆ దేవదేవుడి కరుణా కటాక్షాలతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరిశె శ్రీనివాస్ యాదవ్, మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు విజయ రాంరెడ్డి , పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, దుండిగల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ అధ్యక్షులు సంజీవ రెడ్డి, తెలంగాణ సాయి పాల్గొన్నారు.

## ఈటెల ఫర్ మల్కాజ్గిరి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న భరత్ సింహ రెడ్డి



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఫిబ్రవరి 24): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి జీడిమెట్ల గ్రామంలో వెంకట్ రెడ్డి నిర్వహిస్తున్న ఈటెల ఫర్ మల్కాజ్గిరి క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొని టోర్నమెంట్ ని ప్రారంభించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో రాజిరెడ్డి, వైభవ్, జనార్దన్ రెడ్డి, సతీష్ సాగర్, అర్విండ్, యశ్వంత్, సతీష్, చక్రి, వెంకట్ రెడ్డి, మహేష్, శివ పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్షలు పకడ్బందీగా, సజావుగా నిర్వహించాలి

**పదవ తరగతి పరీక్షలు మార్చి 18 నుండి ఏప్రిల్ 2 వరకు**

**పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది**

**జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి**



రంగారెడ్డి జిల్లా/ఇబ్రహీంపట్నం: ఫిబ్రవరి24(వాయిస్ టుడే) 10వ తరగతి పరీక్షలు పకడ్బందీగా, సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి తెలిపారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సమవేశంలో అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి పదవ తరగతి పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షలను ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలని సూచించారు. పదవ తరగతి పరీక్షలు మార్చి 18 నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు ఉదయం 9-30 నుండి మధ్యాహ్నం 12.30 వరకు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు సంబంధించి జిల్లాలో 237 పరీక్ష కేంద్రాల్లో 50,946 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. ప్రశ్నాపత్రాలను భద్రపరిచేందుకు 37 పోలీస్ స్టేషన్ల గుర్తించడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్,వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించకూడదని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించాలని తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద అత్యవసర మందులతో పాటు ఆశా వర్కర్ ఏఎన్ఎంలను, సిబ్బంది నియమించాలని వైద్యాధికారికి సూచించారు. అదేవిధంగా ఫర్నిచర్ , త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్లు, ఫ్యాన్లు ఉండే విధంగా ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు.పరీక్ష సమయాలను దృష్టిలో పెట్టుకొని బస్సులను నడిపించాలని ఆర్టీసీ అధికారులకు తెలిపారు.

పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు. నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు కేంద్రాలకు చేరాలన్నారు. పరీక్షలు ప్రారంభం అయ్యే సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఎప్పటికప్పుడు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసేందుకు వీలుగా ఫ్లైయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్లను నియమించడం జరిగిందని అన్నారు. అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో డీఐఈఓ శ్రీదేవి, జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు, పోలీసు అధికారులు, ఆరోగ్య శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చారిత్రక పీకేఎల్ పదో సీజన్ ట్రోఫీ వేటకు సర్వం సిద్ధం

## సోమవారం నుంచి హైదరాబాద్‌లో ప్లేఆఫ్స్ పోటీలు



హైదరాబాద్, ముషీరాబాద్ ఫిబ్రవరి 24,( వాయిస్ టూ డే): పన్నెండు వారాల హోరాహోరీ పోటీ తర్వాత లీగ్ దశలో అగ్రస్థానంలో నిలిచిన ఆరు జట్లు సోమవారం నుంచి హైదరాబాద్‌లో జరిగే ప్రో కబడ్డీ లీగ్ పదో సీజన్ ప్లే ఆఫ్స్‌లో తలపడేందుకు సిద్ధమయ్యాయి. గచ్చిబౌలిలోని జీఎంసీలోని బాలయోగి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో సోమవారం జరిగే రెండు ఎలిమినేటర్ మ్యాచ్‌లతో కబడ్డీ ఫీవర్ భాగ్యనగరాన్ని ఊపేయనుంది. పట్టికలో మూడో స్థానంలో నిలిచిన దబాంగ్ ఢిల్లీ కేసీ ఎలిమినేటర్-1 పోరులో ఆరో స్థానంలో ఉన్న పట్నా పైరేట్స్‌తో తలపడుతుంది. ఎలిమినేటర్-2లో నాలుగో స్థానంలోని గుజరాత్ జెయింట్స్ ఐదో స్థానం సాధించిన హర్యానా స్టీలర్స్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ నాలుగు జట్లు ఈ నెల 28, బుధవారం జరిగే సెమీ-ఫైనల్స్‌లో చోటు నువ్వానేనా అన్నట్టు తలపడనున్నాయి. లీగ్ దశలో సత్తా చాటి పాయింట్ల పట్టికలో తొలి రెండు స్థానాల్లో నిలిచిన టేబుల్ టాపర్ పుణెరి పల్టాన్, రెండో స్థానంలోని జైపూర్ పింక్ పాంథర్స్ ఇప్పటికే సెమీ ఫైనల్స్‌లో చేరుకున్నాయి. ఎలిమినేటర్-1 విజేతతో పుణెరి సెమీస్‌లో పోటీ పడుతుంది. డిఫెండింగ్ చాంపియన్ జైపూర్ ఎలిమినేటర్-2లో నిలిచిన జట్టుతో తలపడుతుంది. మార్చి1, శుక్రవారం మెగా ఫైనల్ జరుగుతుంది.

ప్రో కబడ్డీ లీగ్ పదో సీజన్ చాలా ప్రత్యేకమైనదని లీగ్ కమిషనర్ అనుపమ్ గోస్వామి అన్నారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన విలేకరుల సమావేశానికి హాజరైన అనుపమ్ ఈ సీజన్ గురించి మాట్లాడారు. 'పీకేఎల్ పదో సీజన్ చాలా ప్రత్యేకమైనది. ఎందుకంటే నాలుగేళ్ల తర్వాత మేం మళ్లీ 12 ఫ్రాంచైజీల సొంత నగరాల్లో తిరిగి మ్యాచ్‌లు నిర్వహించాం. అలాగే, మా లీగ్ మ్యాచ్‌ల ప్రసారం, ఓటీటీలో ప్రసారాలకు కూడా భారీగా ఆదరణ పెరిగింది. దేశవ్యాప్తంగా లక్షలాది మంది అభిమానులకు చేరువయ్యాం. అదే విధంగా పీకేఎల్ పది సీజన్లు పూర్తి చేసుకోవడం గొప్ప విజయం. అయినప్పటికీ అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ, ఇతర విధానాలను చేర్చడం ద్వారా లీగ్‌ను మరింత పెద్దదిగా మార్చాలని ఇప్పటికే నిర్ణయించుకున్నాం. ఈ పీకేఎల్ పదో సీజన్ పోటీలో నాణ్యతతో పాటు ప్రేక్షకులు, వీక్షకులకు సరికొత్త ప్రమాణాలను నిర్దేశిస్తుందని మేము నమ్మకంగా ఉన్నాం' అని చెప్పుకొచ్చారు.

ఇక, లీగ్ దశలో తమ వంద శాతం ప్రదర్శన చేశామని, ప్లే ఆఫ్స్‌లో కూడా దీన్ని కొనసాగించి ట్రోఫీ నెగ్గుతామని సీజన్ టేబుల్ టాపర్ పుణెరి పల్టాన్ కెప్టెన్ అస్లాం ఇనామ్‌దార్ ఆశాభావం వ్యక్తం చేశాడు. ఈ సీజన్‌లో జట్టు నిలకడైన ఫామ్ గురించి అడిగిన ప్రశ్నకు బదులిచ్చిన అస్లాం 'మేము చాలా ఆత్మవిశ్వాసంతో ప్లేఆఫ్స్‌లోకి వచ్చాం. లీగ్‌లో అగ్రస్థానంలో నిలిచిన తర్వాత ఈ సీజన్‌ను ముగించే ఏకైక మార్గం మా అభిమానులకు పీకేఎల్ ట్రోఫీని ఇవ్వడమే అనుకుంటున్నాం. లీగ్ దశలో మేం మా వంద శాతం ప్రదర్శన చేశాం. ప్లే ఆఫ్స్‌లో కూడా దీన్ని కొనసాగించాలని ఆశిస్తున్నాము' అని చెప్పాడు. డిఫెండింగ్ చాంపియన్ జైపూర్ పింక్ పాంథర్స్ కెప్టెన్ సునీల్ కుమార్ తమ జట్టు టైటిల్‌ను కాపాడుకుంటుందనే నమ్మకం వ్యక్తం చేశాడు. 'ఎలిమినేటర్స్ నుంచి వచ్చే ఏ జట్టు అయిన సెమీ ఫైనల్లో మాకు కఠిన సవాల్ విసురుతుంది. కానీ, జైపూర్ పింక్ పాంథర్స్ ఏమాత్రం వెనక్కి తగ్గబోదు. మేం టైటిల్‌ను నిలబెట్టుకోవడానికి, మూడో సారి ట్రోఫీని అందుకునేందుకు మా వంద శాతం కృషి చేస్తాం' అని పేర్కొన్నాడు.

# అందాల ఆరబోత అందరిని ఆకర్షింపజేసిన ఫ్యాషన్ షో



కంటోన్మెంట్, ఫిబ్రవరి 24 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం క్లాసిక్ గార్డెన్ లో యష్ ఇంటర్నేషనల్ ఫ్యాషన్ వీక్ అట్టహాసంగా జరిగింది.ఈ ఫ్యాషన్ వీక్ లో భాగంగా మోడల్స్ అందాల ఆరబోత అందరినీ కనువిందు చేసింది. రంగు రంగుల మెరిసే వస్త్ర ధారణతో మోడల్స్ చేసిన రాంప్ వాక్ మంత్ర ముగ్ధుల్ని చేసింది. ఇండియన్ జెమ్ అచీవర్స్ అవార్డ్స్ 2024 కు కోసం ఎంపికైన యువతులు,మోడల్స్ చేసిన ఫ్యాషన్ షో అందరినీ అలరించింది. ఈ సందర్భంగా నిర్వాహకుడు యష్ రామ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఫ్యాషన్ షోలను నిర్వహిస్తున్నామని, హైదరాబాదులో జరుగుతున్న ఫ్యాషన్ వీక్ కోసం పది రాష్ట్రాల నుంచి 40 మంది మోడల్స్ వచ్చారని పేర్కొన్నారు. త్వరలో గోవా దుబాయ్ సింగపూర్లలో కూడా ఫ్యాషన్ వీక్ లను నిర్వహిస్తామని తెలిపారు. మోడల్ శ్రావ్య మాట్లాడుతూ ఫ్యాషన్ ప్రపంచం చాలా గొప్ప అనుభూతిని కలిగిస్తుందని అద్భుతమైన అవకాశాలతో కెరీర్ బాగుంటుందని అన్నారు. నూతనంగా మోడలింగ్ రంగం లో రాణించాలనుకునే వారికి యష్ ఇంటర్నేషనల్ ఫ్యాషన్ వీక్ గొప్ప వేదికగా నిలుస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా ఫ్యాషన్ వీక్ లను నిర్వహిస్తూ మోడల్స్ కు ప్రోత్సాహాన్ని అందిస్తున్నట్లు తెలిపారు

# సీనియర్ ప్రొఫెసర్ పదోన్నతులపై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలి: ఏఐఎస్ఎఫ్



సికింద్రాబాద్, ఫిబ్రవరి 24(వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ పదోన్నతులపై హైకోర్టు సిట్టింగ్ జడ్జి లేదా సీనియర్ ఐఏఎస్ అధికారిచే విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ ఓయూ కార్యదర్శి నెల్లి సత్య డిమాండ్ చేశారు. పదోన్నతులపై వివరణ ఇచ్చేందుకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ఉద్దేశపూర్వకంగానే వీసీ హాజరుకాలేదని ఆరోపించారు. పదోన్నతుల అక్రమాలపై రిజిస్ట్రార్ వెల్లడించిన వివరాలు పూర్తిగా హేతు విరుద్ధంగా ఉన్నాయని మండిపడ్డారు. యూజీసీ నిబంధనలు ఉన్నత విద్యామండలి చైర్మెన్, ఓయూ వీసీ, వివిధ విభాగాల హెడ్ల కు వర్తించవా అని ప్రశ్నించారు. సీనియర్ ప్రొఫెసర్ పదోన్నతి పొందాలంటే యూజీసీ నిబంధనల ప్రకారం కేర్ లిస్ట్, స్కోపస్, వెబ్ ఆఫ్ సైన్స్, హెచ్ ఇండెక్స్లో పది పరిశోధనా పత్రాలు, ఆయన పర్యవేక్షణలో ఇద్దరు పీహెచ్ఎ పూర్తి చేసి ఉండాలని చెప్పారు. కానీ కొంతమంది ఈ అర్హతలు లేనప్పటికీ సీనియర్ ప్రొఫెసర్లుగా పదోన్నతులు పొందారని పేర్కొన్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి పూర్తి విచారణ జరిపించాలని కోరారు. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వీసీ నియామకాల్లో వారిని పరిగణనలోకి తీసుకోకూడదని డిమాండ్ చేశారు. ఓయూ అన్ని కోర్సులు ఫీజులను విపరీతంగా పెంచి, ఎగ్జామినేషన్ బ్రాంచి నుంచి రూ.30 కోట్ల డబ్బును ఉపసంహరించి, అవసరంలేని పరిపాలనా భవనాన్ని నిర్మిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు కావాల్సిన హాస్టల్స్, లైబ్రేరీ అభివృద్ధి. ఇతర మౌళిక సదుపాయాల కల్పనకు ఎందుకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ప్రశ్నించారు.

## బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా భోగ విజయభాస్కర్



కరీంనగర్ ఫిబ్రవరి 24(వాయిస్ టుడే)భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా భోగ విజయభాస్కర్ నియామకం జరిగింది. ఈ మేరకు ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జి.ఆనంద్ గౌడ్ శనివారం నియామక ప్రకటన విడుదల చేశారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా భోగ విజయభాస్కర్ మాట్లాడుతూ ఓబీసీ మోర్చా రాష్ట్ర కమిటీ నూతన కార్యవర్గంలో తనకు అవకాశం కల్పించిన బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ , జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కి, బిజెపి నాయకత్వానికి, శ్రేణులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. తనపై నమ్మకంతో కార్యదర్శి పదవి అప్పగించినందుకు బిజెపి ఓబీసీ మోర్చా బలోపేతానికి, పార్టీ పటిష్టతకు శాయశక్తుల కృషి చేస్తానని భోగ విజయభాస్కర్ ఈ సందర్భంగా తెలిపారు.



## శ్రీ చైతన్య వార్షికోత్సవంలో చిన్నారుల నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి

కంటోన్మెంట్, ఫిబ్రవరి 24 (వాయిస్ టుడే ప్రతినిధి) విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసి వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తూ నాణ్యమైన విద్యను అందించడమే శ్రీ చైతన్య విద్యాసంస్థల లక్ష్యమని శ్రీ చైతన్య ప్రిన్సిపల్ రెడ్డి అన్నారు.. సికింద్రాబాద్ కేజేఆర్ గార్డెన్ లో జరిగిన వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్రాంచ్ కు చెందిన ఏజీఎం కృష్ణ,రీజినల్ ఇంచార్జ్ హరి కృష్ణ లు హాజరయ్యారు. బోయిన్ పల్లి,సీతాఫల్మండి, కారా?నా శ్రీ చైతన్య పాఠశాల ల వార్షికోత్సవం ఘనంగా జరిగింది. వార్షికోత్సవంలో భాగంగా చిన్నారులు విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని అనుసరించాయి. సామాజిక స్పృహ పర్యావరణ పరిరక్షణ అంశాలపై విద్యార్థులు చేసిన నాటికలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యావ్యవస్థలో మార్పులు తీసుకొస్తూ నూతన ఒరవడితో అధునాతన విద్యా విధానానికి విద్యార్థులను సంసిద్ధం చేస్తూ వారిలోని ప్రతిభను వెలికి తీయడమే తమ లక్ష్యమని అన్నారు. నైపుణ్యాభివృద్ధి దేశభక్తి తల్లిదండ్రుల పట్ల గౌరవం సమాజం పట్ల అవగాహన వంటి అంశాలను కూడా క్రోడీకరిస్తూ పిల్లలకు విద్యను అభ్యసిస్తున్నట్లు వెల్లడించారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు



## చిలకలగూడ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిబంధనల ఉల్లంఘనలపై స్పెషల్ డ్రైవ్




సికింద్రాబాద్, ఫిబ్రవరి 24(వాయిస్ టుడే ప్రతినిధి): చిలకలగూడ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై శనివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అలుగడ్డబావి చౌరస్తాలో ట్రిపుల్ డ్రైవింగ్, సెల్ఫోన్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్తో పాటు ఇతర ట్రాఫిక్ ఉల్లంఘనలపై ప్లకార్డులతో వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఈస్ట్రోజోన్ ట్రాఫిక్ ఏసీపీ సంపత్ కుమార్, సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. ఉల్లంఘనలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.

## బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఓయూ విద్యార్థి నాయకుడు ఎనుగంటి రాజు నేత



సికింద్రాబాద్, ఫిబ్రవరి 24(వాయిస్ టుడే ప్రతినిధి): బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు ఎనుగంటి రాజు నేత నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీలకు సరైన విద్య, వైద్యం, ఉపాధి కల్పన కోసం పోరాటం చేస్తామని చెప్పారు. బీసీలకు ఆర్థిక, సామాజిక, విద్య, రాజకీయ రంగాల్లో సరైన అవకాశాలు వచ్చినప్పుడే ఆ వర్గానికి న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఆయనను పలువురు విద్యార్థి నాయకులు అభినందించారు.

## సీనియర్ ప్రొఫెసర్ పదోన్నతులు నిబంధనల ప్రకారమే జరిగాయి

**రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ**



సికింద్రాబాద్, ఫిబ్రవరి 24(వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ పదోన్నతులు నిబంధనల ప్రకారమే జరిగాయని వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ తెలిపారు. పదోన్నతుల్లో అక్రమాలు జరిగాయంటూ పలు దినపత్రికల్లో వస్తున్న వార్తలు నిరాధారమైనవని స్పష్టం చేశారు. జీవోలను అనుసరించి, యూజీసీ నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించామని తేల్చి చెప్పారు. ఓయూ పరిపాలనా భవనంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదోన్నతుల్లో అక్రమాలు జరిగాయంటూ కొద్దిమంది రాద్ధాంతం చేయడం సరికాదన్నారు. ఏమైనా అనుమానాలుంటే యూజీసీ నిబంధనలను పరిశీలించుకోవాలని సూచించారు. తప్పుడు సమాచారం వ్యాప్తి జరిగి ఓయూ ప్రతిష్టకు నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. యూజీసీ బెడ్ లిస్ట్, స్కోవస్, పీర్ ఫ్యూడ్ అనేవి అప్షన్లుగా ఉన్నప్పటికీ వాటి పేరుతో తప్పుడు ప్రచారం చేయడం సరికాదని అన్నారు. 2019 సెప్టెంబర్ 16న యూజీసీ విడుదల చేసిన పబ్లిక్ నోటీస్ ద్వారా కేర్ లిస్ట్ నిబంధనలను సవరించామని పేర్కొన్నారని చెప్పారు. పరిశోధనా పత్రాల సంఖ్య కన్నా నాణ్యమైన పరిశోధనా పత్రాలను సెలక్షన్ కమిటీ పరిగణనలోని తీసుకోవాలని యూజీసీ పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. నోటిఫికేషన్ ప్రకారం ఆయా విభాగాల బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మెన్ నామినేట్ చేసిన ఇతర విశ్వవిద్యాలయాల సుబ్జెక్ట ఐల జాబితాను వర్శిటికి అందిస్తారని, ఈసీ ఆమోదం పొందిన తరువాత అదే జాబితాలోని నిపుణులు పదోన్నతుల ప్రక్రియలో పాల్గొంటారని వివరించాడు. నిపుణులు ఆధారంగానే అభ్యర్థులను ఇంటర్వ్యూలకు పిలుస్తారని, ఇంటర్వ్యూలో వీసీ చైర్మెన్ గా, గవర్నర్ నామినీ సభ్యుడిగా, ఆయా విభాగాల డీన్లు, విభాగం హెడ్, సోషల్ నిపుణులు భాగస్వాములుగా ఉంటారన్నారు. తప్పుడు సమాచారం వ్యాప్తి పట్ల మీడియా సంస్థలు అప్రమత్తంగా ఉండాలని కోరారు ఏదైనా సమాచారం కవాలంటే వర్సిటీ అధికారులను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూజీసీ ఎఫైర్స్ డీన్ ప్రొఫెసర్ మల్లేశం, ఓఎస్టీ ప్రొఫెసర్ రెడ్యానాయక్, స్టూడెంట్ టీ ప్రొఫెసర్ రాజేందర్ నాయక్, స్పో ప్రొఫెసర్ ప్యాట్రిక్, ఏపీఆర్వో రఘుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమృత్ భారత్‌లో భాగంగా సౌత్ సెంట్రల్ రైల్వేలో ఆధునీకరణ దిశగా ముందడుగు

## సోమవారం ప్రారంభోత్సవం, భారత జాతికి అంకితం చేయనున్న ప్రధాని

సికింద్రాబాద్, ఫిబ్రవరి 24 (వాయిస్ టుడే ప్రతినిధి): అమృత భరత్ స్కీమ్లో భాగంగా రైలు ప్రయాణీకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించడానికి, భారీ స్థాయిలో రైల్వే స్టేషన్లను ఆధునీకరించడానికి భారతీయ రైల్వేలో గొప్ప మార్పు జరుగుతోందని సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరున్ కుమార్ జైన్ తెలిపారు. శనివారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..

భారతీయ రైల్వే మరొక ప్రధాన మైలురాయిని అధిగమిస్తూ 2023లో, భారత ప్రదాని నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా 508 రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధికి శంకుస్థాపన చేసినప్పుడు ఈ మిషన్కు పూర్తి బలం చేకూరిందనీ, ఇందులో భాగంగా, దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని రాష్ట్రాలలో విస్తరించి ఉన్న 57 అమృత్ స్టేషన్లు మరియు 156 ఆర్ ఓ బి లు / ఆర్ యూ బీ లకు శంకుస్థాపన చేసి జాతికి అంకితం చేయనున్నారన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న రైల్వే స్టేషన్లను "అమృత్ భారత్ స్టేషన్ స్కిమ్" కింద ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలను అందించడమే కాకుండా వాటిని నగర జనాభాకు వృద్ధి కేంద్రాలుగా మార్చడానికి పునరాభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 554 అమృత్ స్టేషన్లు , 1500 రోడ్ ఓవర్ బ్రిడ్జిలు, మరియు రోడ్ అండర్ బ్రిడ్జెస్ (ఆర్ఓబి / ఆర్ యూబి) లకు శంకుస్థాపన / ప్రారంభోత్సవం/జాతికి అంకితం చేయనున్నారన్నారు.




ఇందులో దక్షిణ మధ్య రైల్వేలోని 57 స్టేషన్లు తెలంగాణ (15), ఆంధ్రప్రదేశ్ (34), మహారాష్ట్ర (6) మరియు కర్ణాటక (2) 4 రాష్ట్రాలలో విస్తరించి ఉన్నవి కలిపి దాదాపు రూ.925 కోట్లు. నిధులతో ఈ పనులు చేపడుతున్నామన్నరు.

రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి పనులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, గడువులోగా పనులు పూర్తవుతాయని చెప్పారు. రైల్వే స్టేషన్ల నుండి రైలు ప్రయాణికులకు ఆధునిక సౌకర్యాలతో అద్భుతమైన ప్రయాణ అనుభూతిని పొందుతారని తెలిపారు. దీర్ఘకాలిక దృష్టితో నిరంతర ప్రాతిపదికన అభివృద్ధి పర్చేందుకు అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ప్రణాళిక చేయబదిందని తెలిపారు. స్టేషన్లో ప్రయాణికుల కొరకు కల్పించే సదుపాయాలు సౌకర్యాలు గూర్చి తెలియజేస్తూ...

ముఖ్య భాగాల మెరుగుదల & సౌందర్యంగా ఆహ్లాదకరమైన ప్రవేశ ద్వారం.- రోడ్ల విస్తరణ ద్వారా సాఫీగా యాక్సెస్ ఉండేలా స్టేషన్ విధానాలను మెరుగు పరచడం, రూపొందించబడిన సంకేతాలు, అంకితమైన తమైన పాదచారుల మార్గాలు, ప్రణాళికా బద్ధమైన పార్కింగ్ ప్రాంతాలు, మెరుగైన లైటింగ్ మొదలైనవి. ల్యాండ్స్కేపింగ్, గ్రీన్ ప్యాచ్ల సృష్టి రైలు వినియోగ దారులకు ఆహ్లాదకరమైన అనుభవాన్ని ఆస్వాదించడానికి స్థానిక కళ మరియు సంస్కృతికి ప్రాధాన్యత. ఒక స్టేషన్ ఒక ఉత్పత్తి" పథకం కోసం స్టాల్లను కేటాయించడం. సాధ్యాసాధ్యాల ప్రకారం స్టేషన్ బిల్డింగ్ మరియు స్టేషన్ బాహ్య ప్రదేశం ( సర్క్యులేటింగ్ ఏరియా) కోసం రెండవ ప్రవేశాన్ని ప్రారంభించడం. 'అత్యున్నత ప్లాట్ఫారమ్లు మరియు తగిన ప్లాట్ఫారమ్ ప్లాటర్ల నిర్మాణం. ్అధిక నాణ్యత గల పబ్లిక్ అనౌన్స్మెంట్ సిస్టమ్, ఎల్ ఈ డీ ఆధారిత స్టేషన్నేమ్ బోర్డులు, వెయిటింగ్ హాల్స్కు మెరుగుదలలు, యూజర్ ఫ్రెండ్లీ సంకేతాలు మొదలైన ప్రయాణీకుల సదుపాయాలు మరియు సౌకర్యాల ఏర్పాటు చేయబోతున్నాం అన్నారు.



## జస్టీస్ కొమరయ్య లా విద్యార్థులకు క్రికెట్ పోటీలు

**విద్యార్థుల మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరం**

**పోటీలను ప్రారంభిస్తున్న లా కళాశాల ప్రిన్సిపాల్ జలజ**

కరీంనగర్ ఫిబ్రవరి 24(వాయిస్ టుడే)విద్యార్థులకు క్రీడల ద్వారా మానసిక ఉత్సాహం మరియు మానసిక అభివృద్ధి జరగాలి అనే సందేశంతో, విద్యార్థుల లోపల క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం కొసం క్రికెట్ పోటీల ను ప్రారంభించిన జస్టిస్ కోమరయ్య కాలేజ్ ఆఫ్ లా కాలేజ్ ప్రిన్సిపాల్ జలజ రెడ్డి, డైరెక్టర్ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రారంభించారు , జస్టిస్ కొమరయ్య కాలేజ్ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీ ఓ ఈ రెండవ స్క్రీనింగ్ టెస్ట్

**ప్రవేశ పరీక్ష ను నిర్భయంగారాసి ఉత్తీర్ణత సాధించండి విశ్వ విజేతలుగా నిలవండి–టి జి పి ఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు)**



వాయిస్ టుడే – జమ్మికుంట: తెలంగాణ రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ప్రతిభ పాఠశాల మరియు కళాశాల సి ఓ ఈ లు సుమారు 34 ఉండగా 2024 – 25 విద్యా సంవత్సరం కొరకు ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశం కోసం విద్యార్థిని/విద్యార్థులు మొదటి స్క్రీనింగ్ టెస్ట్ ఫిబ్రవరి 4 న రాసి అందులో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ/విద్యార్థులు ఫిబ్రవరి 25 ఆదివారం ఉదయం 10 నుండి 1 గంటల వరకు రెండవ స్క్రీనింగ్ టెస్ట్ కు సంబందించిన హాల్ టికెట్స్ డౌన్ లోడ్ చేసుకొని అందులో ఎక్కడైతే పరీక్ష సెంటర్ పడినదో అక్కడికి ఒక గంట ముందు హాజరు కావాలి తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (టి జి పి ఏ) రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) సి ఓ ఈ ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థిని విద్యార్థులు తమ వెంట పరీక్ష ప్యాడు, హాల్ టికెట్, బ్లాక్/బ్లూ పెన్ తీసుకొని ఎలాంటి భయాందోళనకు లోనూ కాకుండా ప్రశాంతంగా రెండవ స్క్రీనింగ్ టెస్ట్ రాసి ఉత్తీర్ణత సాధించాలని వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ఒక్కో విద్యార్థిపై సంవత్సరానికి ఒక లక్షా ఇరవై ఐదు వేల రూపాయలు వెచ్చించి నిపుణులైన అధ్యాపకులచే నాణ్యమైన విద్య, మెరుగైన భోజనం, మౌలిక సదుపాయాల ప్రభుత్వమే కల్పిస్తుందని తెలిపారు.కాబట్టి విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

వాయిస్ టుడే – హుజురాబాద్ : హుజురాబాద్ మండలం సింగపూర్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి కుటుంబ సమేతంగా హాజరై స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.

## ఈనెల 26న తనుగుల - విలాసాగర్ అండర్ పాస్ పనులను వర్చువల్ గా ప్రారంభించనున్న ప్రధాని మోదీ

**– బిజెపి జిల్లా అధ్యక్షుడి గంగాడి కృష్ణారెడ్డి**

వాయిస్ టుడే – జమ్మికుంట: జమ్మికుంట మండలంలోని తనుగుల–విలాసాగర్ రైల్వే ఎల్ సి నంబర్ 26 వద్ద అండర్ పాస్ నిర్మాణ పనులను ఈనెల 26 సోమవారం రోజుల దేశ ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభిస్తారని బిజెపి జిల్లా అధ్యక్షుడి గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. అమృత్ భారతదేశం పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్ల పునరావృద్ధి , రోడ్డు ఓవర్ బ్రిడ్జి , అండర్ పాస్ ల పనులను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సోమవారం ఉదయం 10:30 గంటలకు వర్చువల్ గా ప్రారంభిస్తారని తెలిపారు. ప్రధాని వర్చువల్ గా శంకుస్థాపన చేసే పనుల్లో జమ్మికుంట మండలంలోని తనుగుల– విలాసాగర్ అండర్ పాస్ ఉందనన్నారు. అండర్ పాస్ నిర్మాణం తో ప్రజలకు, రైతులకు వ్యాపారస్తులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.

## మృతురాలి కుటుంబానికి 50కిలోల బియ్యాన్ని అందజేసిన రాజశేఖర్



సైదాపూర్( వాయిస్ టుడే) : కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం దుద్దెనపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన కోడం పద్మ కుటుంబ సభ్యులను మణికంఠ మాడ్రన్ రైస్ మిల్ యజమాని ఉడిగే విజయ రాజశేఖర్ దంపతులు శనివారం పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరము మణికంఠ మాడ్రన్ రైస్ మిల్ ఉడిగే విజయ రాజశేఖర్ లు 50కిలోల బియ్యంను అందజేశారు.ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన ఎల్లవేళలా గ్రామంలోని ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని రాజశేఖర్ తెలిపారు. ఉడిగే రాజశేఖర్ దంపతులు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను మండల ప్రజలు అభినందిస్తున్నారు.రాజశేఖర్ ను ఆదర్శంగా తీసుకొని యువత సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలని పలువురు పిలుపునిస్తున్నారు. ఆపదలో తమకు అండగా నిలిచిన రాజశేఖర్ కుటుంబ సభ్యులకు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు, యువకులు పాల్గొన్నారు.

# సొంత మేధాశక్తితో వీల్ చైర్ తయారుచేసిన ఇంద్రజిత్

**సెంట్ పీటర్స్ విద్యార్థి ఇంద్రజిత్ అభినందించిన పాఠశాల యాజమాన్యం**



కంటోన్మెంట్, ఫిబ్రవరి 24 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్ర స్థాయి ఇన్స్పైర్ సైన్స్ పోటీ లకు ఎంపికైనా సెయింట్ పీటర్స్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఇంద్రజిత్ సెయింట్ పీటర్స్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఇంద్రజిత్ తయారు చేసిన బ్యాటరీ వీల్ చైర్ 2024 రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలకు సెయింట్ పీటర్స్ ఉన్నత పాఠశాల బోయిన్ పల్లి,కి చెందిన 10వ తరగతి విద్యార్థి ఇంద్రజిత్ ఎంపిక కావడం పాటశాల, హైదరాబాద్ జిల్లా బోయినపల్లి ప్రజలు గర్వించదగిన విషయం అని సెయింట్ పీటర్స్ ఉన్నత పాఠశాల అధిపతి అల్ఫోన్స్ రెడ్డి పేర్కొన్నారు . ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రజలను చైతన్యం చేసే కార్యక్రమాలు ,ఇతరులకు స్ఫూర్తి నిచ్చే విధంగా విద్యార్థులు చేసే పరికరాలను గుర్తిస్తూ ఇన్స్పైర్ మనక్ పేరిట రాష్ట్ర స్థాయి ప్రతిభ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాలు సీబీఎస్సీ జాతీయ విద్య సంస్థ ల అద్వర్యం లో నిరవహిస్తారు , ఈ కార్యక్రమంలో 2022 నుడి 2023 వరకు తెలంగాణ రాష్ట్రము లో వున్నా సీబీఎస్సీ పాఠశాలలో చదువుతున్న 127 ఉత్తమ ప్రతిభ కనబర్చిన విధాయర్థులను ఇటీవల ఆన్లైన్ విధానంలో ఎంపిక చేయడం జరిగింది అందులొ నుండి రెండురోజులక్రితం 13 మంది అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థుల ను రాష్ట్ర స్థాయి స్థాయి కి ఎంపిక చేయడం అందులో బోయినపల్లి సెయింట్ పీటర్స్ ఉన్నత పాఠశాల విద్యార్థి లను మరియు వికలాంగులను తరలించడానికి వీల్ చైర్లు ఉపయోగిస్తారు అయితే వాటిని తోయడానికి ఓ మనిషి శక్తి అవసరం ఉంటుంది కానీ ఇంద్రజిత్ తాయారు చేసిన వీల్చైర్ వీల్ చైర్స్ ను వికలాంగులు తమ చేతులతో స్వతహాగా నడిపించుకోవచ్చు దీంతో ఇంద్రజిత్ మేధాశక్తిని గుర్తించిన ఇన్స్పైర్ సైన్స్ పోటీ ల నిరవ్వకులు టాప్ వన్ ఎంపిక చేసారు , ఈ కార్యక్రమం లో బోయినపల్లి లోని సెయింట్ పీటర్స్ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమమం లో పాటశాల విద్యార్థులు తల్లి దండ్రులు సంబురాలు జరుపుకున్నారు , ఈ వేడుకలకు ముఖ్య అతిధులుగా పాల్గున్న జిల్లా విద్యాధి శాఖ అధికారులు దర్మిందర్ రావు ఆర్. రోహిణి పాటశాల యాజమాన్యం , సెయింట్ పీటర్స్ ఉన్నత పాఠశాల అధిపతి అల్ఫోన్స్ రెడ్డి, అకాడమీ డైరెక్టర్ టి.అరుణ రెడ్డి లు ఇంద్రజిత్ ను ఘనంగా అభినందించి సత్కరించారు . ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ టి.అరుణ రెడ్డి మాట్లాడుతూ .. ఇంద్రజిత్ సాధించిన ఘనతను చూస్తుంటే గర్వంగా ఉంది అన్నారు ఈ విజయం ఇంద్రజిత్ యొక్క అంకితభావం, సృజనాత్మకత మరియు ఆవిష్కరణ పట్ల మక్కువకు నిదర్శనంగా నిలుస్తుంది.అని అన్నారు ఇంద్రజిత్ యొక్క ఈ అద్భుతమైన సాధనపై సెయింట్ పీటర్స్ ఉన్నత పాఠశాల మొత్తం సంతోషంగా ఉంది. ఆయన అంకితభావం, కృషి, వినూత్న ఆలోచనకు మేము గర్వపడుతున్నాము. రాబోయే రోజుల్లో సైన్స్ మరియు ఆవిష్కరణ రంగాలలో ఇంద్రజిత్ మరిన్ని విజయలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాము.అని అన్నారు కార్యక్రమము లో పాటశాల ఉపాధ్యులు , విద్యార్థుల తల్లి దండ్రులు , తదితరులు పాల్గున్నారు



## పాటలు పాడుతూ సంగీతంకీబోర్డు వాయించి ప్రతిభ చూపిన విద్యార్థులు



సికింద్రాబాద్, ఫిబ్రవరి 24 (వాయిస్ టుడే ప్రతినిధి): సెయింట్ థామస్ చర్చి, సికింద్రాబాద్ నందు యేషువ బెత్ హల్లెల్ మినిస్ట్రీస్, విజయవాడ,ఆంధ్ర ప్రదేశ్. వారి ఆధ్వర్యంలో 300 మంది విద్యార్థులు పాల్గొని ఒక గంట పాటు పాటలు పాడుతూ ఎలక్ట్రానిక్ కీబోర్డ్ వాయించుటలో వారు ప్రతిభ చూపి ఉన్నారు గనుక వ్యవస్థాపకులైన ఆగస్టీన్ దండింగి కి ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్స్ న్యాయ నిర్ణేత డాక్టర్ వసుధ అశోక్ చేతుల మీదుగా పురస్కారము అందించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు ప్రిన్సిపాల్ హెప్సీబా గ్రేస్ అధ్యక్షత వహించగా విద్యార్థులు మరియు సిబ్బంది శే ని హవేలియా, శ్రీకాంత్ దేవి , హిజ్రా శాస్త్రి, దుశాంత్ కళ్యాణి వరలక్ష్మి సునీల్, జాన్ విలియమ్స్ డేబోరా, కళ్యాణి, వరలక్ష్మి, సునీల్ మరియూ ఇతరులు పాల్గొన్నారు. ఈ రికార్డు పొందిన అనంతరం హల్లెల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకులు అగస్టీన్ దండింగి మాట్లాడుతూ ఐక్యత మరియూ సమాధానము తో ఏమైనా సాధించగలుగుతాము అని తెలియపరచి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కెఫ్సిబా గ్రేస్ ఎం పి యు పి స్కూల్ కోనాపురం హిందూపూర్ నందు స్కూల్ అసిస్టెంట్ (హిందీ) గా విధులు నిర్వహిస్తున్నారు వారిలో లో కాస్ట్ లో కాస్ట్ నినాదంతో మరియు విద్యార్థిని విద్యార్థులు సోషల్ సర్వీస్ ఓరియంటేషన్ తో హిందీ భాష నేర్పించడం తను చేస్తున్నటువంటి విశిష్ట కృషికి గుర్తింపుగా ఫిబ్రవరి 24 నాడు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు ఘనంగా సత్కారం చేశారు ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాదిగ మహాగర్జనకు కదలిరండి

**దళిత బంధు వెంటనే అమలు చేయాలి**



పెద్దపల్లి జిల్లా: జనవరి. 24 (వాయిస్ టుడే) గోదావరిఖని: టీఎస్ ఎమ్మార్పీఎస్ పిలుపు మేరకు రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ఆదేశాల ప్రకారం TS-MRPS పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు యాసర్ల రాజుకుమార్(తిమోతి) ఆధ్వర్యంలో మహాగర్జన కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 29 న హైదరాబాద్ లోని ఇందిరాపార్కు వద్ద తలపెట్టిన మహాగర్జన సభని తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి మాదిగ జాతి సోదరులు యువకులు విద్యావంతులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా మాదిగల వృత్తి డప్పు కొట్టేవారికి మరియు చెప్పులు కుట్టే వారికి ప్రభుత్వం నుండి పెన్షన్ ఇవ్వాలని గత ప్రభుత్వం అన్ని కులస్తులను గౌరవించి వారికి అన్ని రకాల సహాయసహకారాలు అందించాయని అలాగే మాదిగలను కూడ గుర్తించి వారికి ప్రభుత్వం తరపున అందే ఫలాలు అందించాలని డిమాండ్ చేశారు.

గత టీఆరెస్ ప్రభుత్వం దళిత సంక్షేమం కోసం అమలు చేసిన దళిత బంధు పథకాన్ని అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దళితులను చిన్నచూపు చూస్తుందని తక్షణం దళితబంధు పథకం అమలు చేయాలని అలాగే ఎన్నో సంవత్సరాలుగా గ్రామాల్లో పట్టణాల్లో రోడ్లు ఉడుస్తూ, మాలమూత్రలు ఎత్తిపోస్తూ జీవనం సాగిస్తున్న దళిత పారిశుద్ధ్య కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని యాసర్ల రాజుకుమార్(తిమోతి) మాట్లాడారు. ఎబిసిడి వర్గీకరణ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టాలని అలాగే మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 100 రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని చెప్పి మాదిగలను మోసం చేసారని మాదిగలకు వారి నిష్పత్తి ప్రకారం వారికి అందే ప్రయోజనాలు మరియు సంక్షేమ ఫలాలు అందించేందుకు వర్గీకరణ అవసరమని ఈ సందర్భంగా వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో TS-MRPS రాష్ట్ర నాయకులు కొట్టేపల్లి దుర్గాప్రసాద్, వడ్లూరి శ్రీనివాస్ మరియు నియోజకవర్గ నాయకులు మాచర్ల శ్రీనివాస్, ఈర్ల ప్రేమ్ కుమార్, మేడి ప్రవీణ్, మహిళ నాయకురాలు సుందిళ్ళ రేణుక, కందే శ్వేతా, రోజా తదితరులు హాజరయ్యారు.



## క్వారీలో మిగిలిన రాయితో తమకు ఉపాధి కాదంటే జీవనోపాధి కోల్పోతాం!

**రెండు గ్రామాల మధ్య క్వారీ గొడవ**

**సయోధ్య కోసం ఎదురుచూపులు**

**కాశకాలనీ, రాంనగర్ గ్రామాల కాశల మధ్య వివాదం**

భీమదేవరపల్లి వాయిస్ టుడే ఫిబ్రవరి 24: హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర శివారులోని ఆర్వీఆర్ (పొట్టిగుట్ట) క్వారీలో మిగిలిన రాయి రెండు గ్రామాల మధ్య వివాదంగా మారింది. శనివారం వంగర రంగయ్య పల్లి కాశల తమగోడు మీడియా ముందు వెళ్లగక్కారు. వారు తెలిసిన వివరాల మేరకు మండలంలోని వంగర శివారులోని పొట్టిగుట్టకు ఆర్వీఆర్ పేరుతో క్వారీ ఏర్పాటు చేసారు. గ్రానైట్ సరిపడా క్వాలిటీ లేకపోవడంతో సదరు యజమాని మధ్యలోనే వదిలేసాడు. గుట్టనుండి తీసిన రాయి వంగర రంగయ్యపల్లి కాషా కాలనీకి చెందిన సుమారు 200వందల మంది యాజమనితో మాట్లాడి చిన్న బండలుగా చేసి అమ్ముకుంటు జీవనం సాగిస్తున్నారు. కాగా ఇటీవల రాంనగర్ గ్రామానికి చెందిన కొందరు మా శివారులో ఉందని, మేమే క్వారీలో మిగిలిన రాయి అమ్ముకుంటామని అడ్డుకుంటున్నారని రంగయ్యపల్లి కాశ కాలనీకి చెందివారు వాపోతున్నారు. క్వారీ యజమాని బండ కొట్టుకునే వారికి మధ్యవర్తిత్వం వహిస్తున్న తిరుపతిరెడ్డి తమ వద్ద డబ్బులు తీసుకుని రాంనగర్ వారికి అప్పగించే ప్రయత్నం చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత మూడు నాలుగు సంవత్సరాలు నుంచి క్వారీ నిలిచిపోతే తాము దారి వేసుకుని పనులు చేసుకుంటున్నామని చెప్పారు. తాము పనిచేస్తుండగా రాంనగర్ గ్రామానికి చెందిన వారు పని ఆపాలని దాడులు చేస్తున్నారని ఆరోపించారు. ఇదే వివాదంపై ఇరు వర్గాలు వంగర పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించారు. ఎస్ఐ సైతం రెండు వర్గాలతో చర్చించి క్వారీ యజమానితో మాట్లాడుకోవాలని సలహా ఇచ్చారు. తమను కొన్నిరోజులు పనులు ఆపాలని మధ్యవర్తి తిరుపతి రెడ్డి రాంనగర్ చెందిన వారిని క్వారీ యజమాని దగ్గరకు తీసుకువెళ్ళి వారికే అప్పగించే ప్రయత్నం చేయడం మా జీవనోపాధి లేకుండా చేయడమేనని అన్నారు. తమ జీవనోపాధి సమస్య పరిష్కారానికి ఎవరైనా ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. ఇందులో షేక్ మౌలానా, షేక్ రషీద్, షాదుల్లా, నజీర్, అల్లి, జిబ్బర్, అఫ్జల్, గోరెమియా, లాలు, మేస్త్రి అలీ, బాష, పెద్ద లాలు, హుస్సేన్, అసిన్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## సహకార మిత్ర మోడీజీ - సహకార సంస్థల ద్వారా రైతుల ఆర్థిక సాధికారికత

**ఎస్ఎల్ఎన్ టి డాక్టర్ శ్రీనివాస్**

సైదాపూర్:(వాయిస్ టుడే):ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో కోఆపరేటివ్ ఉద్యమం కోట్లాది మంది జీవితాలను మార్చేందుకు ముందుకు సాగుతోందని ఎస్ ఎల్ ఎన్ టి డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు.రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడంలో సహకార మంత్రిత్వ శాఖ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. శనివారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా 18వేలు పీఏసీఎస్ల కోసం కంప్యూటరైజేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారన్నారు. 11రాష్ట్రాల్లో ప్రపంచంలోనే అతిపెద్ద ఆహార నిల్వ పథకం కింద గోదాములను ప్రారంభిస్తారన్నారు. 5 వందల పీఏసీఎస్లలో గోదాములకు ఆయన శంకుస్థాపన చేయనున్నారని పేర్కొన్నారు.ఆహార నిల్వ పథకం కింద ఈ గిడ్డంగుల ద్వారా రైతులు తమ ఉత్పత్తులను సరైన ధరకు,సరైన సమయంలో విక్రయించుకోవచ్చని, కంప్యూటరీ కరణతో పీఏసీఎస్ పరిధి, ఆదాయం పెరుగుతుందని డాక్టర్ శ్రీనివాస్ వివరించారు.

# ఇదీ జర్నలిస్టుల జాతర

**సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు**

**వన జాతరకు కోటి 45 లక్షల మంది హాజరు**

**మేడారంలో మంత్రి సీతక్క ప్రెస్‌మీట్**




హనుమకొండ 23 ఫిబ్రవరి (వాయిస్ టుడే ప్రతినిధి): మేడారం జాతర చివరి రోజు అమ్మవార్ల వనప్రవేశం కు ముందు మంత్రి సీతక్క మీడియా సమావేశం లో మాట్లాడుతూ దాదాపు వారం రోజుల నుండి సమ్మక్క సారలమ్మ వైబవాన్ని ప్రపంచ వ్యాప్తంగా తెలిపిన మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు.. తెలంగాణ ఉద్యమంలో ప్రజల ఆకాంక్షను దేశవ్యాప్తంగా చాటింది మీడియా మాత్రమే.. దేశంలోనే కాదు ప్రపంచంలోనే అతి పెద్ద జాతర మేడారం జాతర నాలుగు రోజులలో 1కోటి45 లక్షల మంది భక్తులు వనదేవతలను దర్శించుకున్నారు. అమ్మవార్లను దర్శించు కోవడానికి ఇంత పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడం ఈ ప్రాంత వాసులుగా మాకు గర్వకారణం..

జాతర నిర్వహణకు అత్యధికంగా నిధులు కేటాయించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు. ప్రభుత్వం ఏర్పడిన 75 రోజులు సమయం లో 65 రోజులలో జాతర ఇర్వహనకు నిధులు మంజూరు చేయించి వరదల కారణంగా పూర్తిగా నష్టపోయినా మేడారం పరిసర ప్రాంతాలలో అన్ని మరమ్మత్తులు చేయించాం. ఇరవై శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి జాతరను సక్సస్ చేయడం జరిగింది. క్యాబినెట్ లోని అన్ని శాఖల మంత్రులు జాతర నిర్వహణకు సహకరించారు. ఆర్టీసీ సంస్థ ద్వారా మేడారం జాతరకు 10 వేల ట్రిప్పుల బస్సులు నడిచాయి. 13 మంది వివిఐపిలు 150 మంది వీఐపీలు అమ్మవార్లను దర్శించుకున్నారు. ఇద్దరు భక్తులు ప్రమాద వశాత్తూ చనిపోవడం జరిగింది.. గతం తో పోలిస్తే ఈ జాతర చాలా మెరుగుగా జరిగింది. జాతర లో ఏమైనా లోపాలు ఉంటే అధికారులతో రివ్యూ నిర్వహించి తిరుగువారం తర్వాత శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తాం. జాతర పూర్తైన పది రోజుల వరకు కూడా పారిశుధ్యం పనులు కొనసాగుతుంటయి. తక్కువ కాలంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. జాతరకు సహకరించిన పూజారులు, ఆదివాసీలు,అధికారులకు భక్తులకు అందరికీ ధన్యవాదాలు.. జాతరలో ఏమైనా లోటు పాట్లు ఉంటే మినీ మేడారం జాతర సమయానికి శాశ్వత ప్రాతిపదికన పూర్తీ చేస్తాం.. ఈ ప్రాంత బిడ్డగా వచ్చే జాతరకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా ప్రభుత్వం ద్వారా చర్యలు చేపడతాం. బస్సుల సంఖ్య పెంచడం వల్ల బస్సులు కొన్ని సాంకేతిక లోపంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కచ్చితంగా అందరి సూచనలు సలహాలు పాటిస్తాం వచ్చే జాతరలో ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా చూస్తాం. అవసరమైతే శాశ్వత ప్రాతిపదికన క్యు లైన్ల లో టాయిలెట్లు, మాంచి నీరు ఏర్పాటు చేస్తాం. అమ్మవార్ల సేవలో పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు.

## చందుర్తి ఎంపీడీవోగా శశికళ బాధ్యతలు స్వీకరణ



చందుర్తి, ఫిబ్రవరి24, న్యూస్ వాయిస్ టుడే: చందుర్తి నూతన ఎంపీడీవో గా వై, శశికళ శనివారం బాధ్యతలు చేపట్టారు, చందుర్తి ఎంపీడీవో గా పనిచేసిన రవీందర్ జగిత్యాల జిల్లా ధర్మపురికి బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో కోనరావుపేట ఎంపీడీవో శశికళకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ పది రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేయగా శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు,కార్యాలయ సిబ్బంది ఎంపీడీవోకు స్వాగతం పలికారు.

## మేడారంలో ట్రాఫిక్ జాం!



మేడారం (వాయిస్ టుడే)గత పుష్కర కాలంగా జరుగుతున్న మేడారం సమ్మక్క - సారలమ్మ జాతరలకు వచ్చే భక్తులు ఎప్పుడు ట్రాఫిక్ జాంలో ఇరుక్కుపోయిన ధాఖలాలు లేవు,కానీ ఈ సారి మేడారం జాతరకు వచ్చే భక్తులు ఘోరమైన ట్రాఫిక్కు ఇరుక్కుపో అనేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు.తాడ్వాయి నుండి మేడారం వరకు గల కీకారణ్యంలో ట్రాఫిక్ లో ఇరుక్కుపోయిన భక్తులు నీళ్లు-నిప్పులు దొరకక పిల్లలు,పెద్దలు అల్లాడుతున్నారు.మరో కుంభమేళాపై జరిగే మేడారం గిరిజన జాతర గత జాతరలతో పోల్చుకుంటే ఈ సారి గొప్పలకుపోయి ఆరువేల బస్సులను కెటాయించడం, మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం ప్రధాన కారణంగా కనిపిస్తున్నది,అలాగే అనుభవం లేని ఐఏఎస్ అధికారుల మానిటరింగ్, భక్తులను రద్దీని బట్టి క్లియర్ చేయడంలో విఫలం చెందారని తెలుస్తున్నది.పైగా మూడవరోజు శు క్రవారం కావడం,రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, గవర్నర్ తమిళిసై సౌందర్య రాజన్,కేంద్ గిరిజన శాఖ మంత్రి అర్జున్ ముండా పర్యటించడంతో భక్తులు పొద్దుపోయిన తర్వాత మేడారం బయలు దేరారు.భక్తులు తిరుగు ప్రయాణంలో ఉండాల్సిన భక్తులు, దర్శనానికి పోటెత్తడంతో ట్రాఫిక్ జాం అయిందని తెలుస్తున్నది.ఇది ఇలా ఉండగా అవుట్ గోయింగ్ వాహనాలను పంపించడంలో అధికారులు ప్రీయార్టి ఇవ్వడంలో విఫలం చెందారని తెలుస్తున్నది.మేడారం జాతరను పూర్తి స్థాయిలో మానిటరింగ్ చేస్తున్న పంచాయతీ రాజ్ శాఖ,రూరల్ డెవలఫ్ మెంట్ శాఖల మంత్రి ధనసరి అనుసూయకు ట్రాఫిక్ జాం పెద్ద రిమార్క్ గా తయారైంది.గతంలో 2012 సంవత్సరంలో 18 గంటలు ట్రాఫిక్ జాం అయి భక్తులు అరిగోస పడ్డారు.అదే పరిస్థితి ఏం కొద్దిగా తక్కువ ప్రస్తుం ట్రాఫిక్ జాం అయి భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గతంలో సింగిల్ రోడ్డు,న్యారో కాల్వర్టులు ఉన్న కారణంగా ట్రాఫిక్ జాం అయింది.కానీ ఇప్పుడు డబుల్ రోడ్డులో నిర్మించినా గంటల తరబడి ట్రాఫిక్ జాం కావడం అనేక విమర్శలు వినిపిస్తున్నాయి.జాతర సక్సెస్,ఫేయిల్ పైన ప్రధానంగా చర్య జరుగుతున్నది.

## మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



తొర్రూర్, ఫిబ్రవరి 24, వాయిస్ టుడే : పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధిని కోరుతూ శనివారం రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలోని చెన్నూరు రిజర్వాయర్ భూములు కోల్పోయిన బాధితులకు, అదేవిధంగా పాలకుర్తి రిజర్వాయర్ భూములు కోల్పోయిన బొమ్మెర గ్రామ బాధిత రైతులకు వెంటనే నష్టపరిహారం అందించడంతోపాటు ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా పాలకుర్తి నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల రైతులకు సాగునీరు అందించేలా చూడాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఇచ్చిన వినతిపత్రంలోని అంశాలను తెలిపారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు సానుకూలంగా స్పందించి బాధిత రైతులను ఆదుకుంటామని, త్వరగా నష్టపరిహారం అందేలా చూస్తానని పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పాటు నందిస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

## 317 GO పైన ప్రభుత్వం సబ్ కమిటీ వేయడం శుభసూచకం

**- PRTU తెలంగాణ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్**



నర్సంపేట(వాయిస్ టుడే) : శనివారం నాడు తెలంగాణ నూతన ప్రభుత్వం 317 GO పైన ముగ్గురు మంత్రులు దామోదర రాజనర్సింహ, దుద్దిల్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ లతో సబ్ కమిటీ వేయడం శుభ సూచకం అని ప్రభుత్వం ఈ కమిటీ లకే పరిమితం కాకుండా ఈ లోక్ సభ ఎన్నికల లోపే ఉద్యోగ ఉపాధ్యాయులకు గుది బండగా మారిన 317 GOను రద్దు చేసి వారి స్థానికత ఆధారంగా బదిలీలు చేసి ఇది ఉద్యోగుల ప్రభుత్వం అని రుజువు చేసుకోవాలని,ఈ సబ్ కమిటీ రిపోర్ట్ కోసం ఉద్యోగ సంఘాల సలహాలు ,సూచనలు తీసుకోవాలని,కమిటీ రిపోర్ట్ ను త్వరగా ప్రభుత్వానికి అందజేస్తారనే ఆశాభావం ఉందని PRTU తెలంగాణ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ సమావేశంలో అన్నారు.

## కల్లు గీత కార్మికుడికి శస్త్ర చికిత్స

తొర్రూర్ వాయిస్ టూడే ఫిబ్రవరి 24: తొర్రూర్ డివిజన్ కేంద్రం లోని కంఠాయపాలెం గ్రామానికి చెందిన గీత కార్మికుడైన కామగాని సోమయ్య తండ్రి ఎల్లగౌడ్ వయస్సు 58 సంవత్సరములు ఇటీవల తాడి చెట్టు పై నుండి జారి పడి తీవ్ర గాయాలు ఐన విషయం తెలిసినదే.వృత్తి లో భాగం గా ప్రతి రోజు మాదిరి గా కల్లు తీయడానికి వెళ్లి మంగళవారం రోజున తాటి చెట్టు పై నుండి జారి కింద పడి తీవ్ర గాయాలు కాగ కుటుంబ సభ్యులు తొర్రూర్ లోని ప్రైవేట్ కు ఆసుపత్రికి తరలించ గా శస్త్ర చికిత్స కోసం హన్మకొండ లోని ప్రైవేట్ హాస్పటల్ కు తరలించారు.చేయ్యి విరగడం తో డాక్టర్ల సూచన మేరకు బుధవారం రోజున చేతికి డాక్టర్‌లు శాస్త్ర చికిత్స చేశారు. వృత్తినే నమ్ముకొని జీవిస్తున్న అతి నిరు పేద కుటుంబానికి సోమయ్య వృత్తి రీత్యా ప్రతి రోజు కల్లు తీస్తే నే కుటుంబం గడిచే పరిస్థితి కావున వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదు కోవాలని,కుటుంబ,సభ్యులు,కోరుతున్నారు.

# కల్యాణం.. కమనీయం.. రమణీయం

**ఘనంగా శ్రీ గోవిందరాజుల స్వామి వారి కళ్యాణం..**

**భారీగా తరలివచ్చిన భక్తజన సందోహం.**

**వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్,మదన్ మోహన్ రావు, ప్రజాప్రతినిధులు..**





చందుర్తి, ఫిబ్రవరి23,వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం సనుగుల గ్రామంలో ప్రహల్లాద పర్వతంపై వెలిసిన శ్రీ గోవిందరాజుల స్వామి వారి కల్యాణాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాగ శుద్ధ పౌర్ణమి రోజున స్వామివారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించడం అనవాయితీగా వస్తుంది. గుట్టపై నుండి స్వామివారి ఉత్సవ మూర్తులను మంగళ వాయిద్యాలతో కళ్యాణ మండపం కు తీసుకువచ్చి కళ్యాణం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి పట్ట వస్త్రాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఆలయ కమిటీ శాశ్వత చైర్మన్ ఉప్పుగంటి గోవిందరావు దంపతులు సమర్పించారు. కళ్యాణ వేడుకలకు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు హాజరై కళ్యాణాన్ని తిలకించారు. కళ్యాణ వేడుకలకు గ్రామస్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. కళ్యాణ వేడుకల్లో కరీంనగర్ మాజీ ఎంపీ వినోద్ కుమార్, బి ఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి లక్ష్మీనరసింహారావు, జెడ్పి చైర్పర్సన్ న్యాల కొండ అరుణ రాఘవరెడ్డి, జడ్పీటీసీ నాగం కుమార్, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య,నాయకులు పొన్నాల శ్రీనివాసరావు, తిప్పని శ్రీనివాస్,చింత పంటి రామస్వామి, మ్యాకల ఎల్లయ్య,ఎగోళం శ్రీనివాస్, లింగంపల్లి కరుణాకర్, బొల్లిపెల్లి చిరంజీవి,మ్యాకల గణేష్, ముస్కు ముకుంద రెడ్డి, లింగారెడ్డి, దుమ్ము అంజయ్య, రమేష్ రావు, లోకబాపురెడ్డి, మాదాసు వేణు తదితరులు పాల్గొన్నారు, అనంతరం భక్తులకు మహా అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## ఈనెల 26 నుండి రెండవ విడత ప్రజాహిత యాత్ర హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ నుండి ప్రారంభం

**బిజెపి శ్రేణులు యాత్రను సక్సెస్ చేయాలి**

**బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు**



కరీంనగర్ ఫిబ్రవరి 24(వాయిస్ టుడే)హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండల కేంద్రం నుండి ఈనెల 26 సోమవారం రోజున కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ రెండో విడత ప్రజాహిత యాత్రను ప్రారంభిస్తారని, హుస్నాబాద్ నియోజకవర్గం లోని బిజెపి శ్రేణులు , ప్రజలు యాత్రను సక్సెస్ చేయాలని బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు కోరారు. శనివారం ఆయన కరీంనగర్లో రెండవ విడత ప్రజాహిత యాత్రను ప్రారంభించడానికి తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ప్రతిరోజు సగటున 10 గ్రామాల్లో పాదయాత్ర చేసేలా రూట్ మ్యాప్ కూడా సిద్ధం చేశామన్నారు నియోజకవర్గంలోని అన్ని మండలాలు, అసెంబ్లీ నియోజకవర్గాల్లో బండి సంజయ్ కు యాత్రకొనసాగుతుందన్నారు., 26 నుండి వచ్చే నెల 1వ తేదీ వరకు హుస్నాబాద్, హుజూరాబాద్ నియోజకవర్గాలలో ప్రజా హిత యాత్ర ను ఎంపీ బండి సంజయ్ కుమార్ కొనసాగిస్తారనన్నారు.

తొలిరోజు కోహెడ మండలంలో ప్రారంభమయ్యే యాత్ర తీగలగుంటపల్లి, గోటమిట్ల, నారాయణపూర్, విజయనగర్ తోపాటు చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి, చిన్న ముల్కనూర్, చిగురుమామిడి, రేకొండ, బొమ్మనపల్లి గ్రామాల్లో ఎంపీ బండి కుమార్ పాదయాత్ర కొనసాగుతుందన్నారు. రెండోరోజు హుస్నాబాద్ రూరల్ మండలంలోని మహ్మదాపూర్, నాగారం, పోతారం, హుస్నాబాద్, పందిళ్ల, గోవర్ధనగిరి, రామవరం, అక్కన్నపేట, అంతక్కపెట, కట్కూర్, మల్లారం, కొత్తకొండ గ్రామాల్లో యాత్ర కొనసాగుతుందని , 3వ రోజు భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో, 4, 5 రోజుల్లోఇల్లందకుంట, జమ్మికుంట రూరల్, జమ్మికుంట టౌన్, హుజూరాబాద్ రూరల్ మండలాల్లో 6వ రోజు సైదాపూర్, వీణవంక మండలాల్లో ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రజాహిత యాత్ర జరుగుతుందన్నారు.




## కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం లక్ష్యంగా యాత్ర

పెద్దపల్లి జిల్లా: జనవరి. 24 (వాయిస్ టుడే) మంథని నియోజకవర్గం గుంజపడుగు గ్రామం నుండి మంథని అంబేద్కర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది ముఖ్య అతిధులుగా విచ్చేసిన కామారెడ్డి ఎమ్మెల్యే కాటపల్లి వెంకటరమణ రెడ్డి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ కి బీజేపీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ అన్న స్వాగతం పలికారు అనంతరం మంథని అంబేద్కర్ చౌరస్తా లో ఏర్పాటు చేసిన రోడ్ షో లు నాయకులు మాట్లాడుతూ....మన దేశం మరింత అభివృద్ధి చెందాలంటే, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే, మరోసారి బీజేపీ ప్రభుత్వం రావాలని, ప్రధాని నరేంద్ర మోడీ మూడో సారి ప్రధాని గా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారుగల్లీ లో ఏ ప్రభుత్వం ఉన్న ఢిల్లీ లో మాత్రం బీజేపీ ప్రభుత్వం ఉండాలని ప్రతి ఒకరు కోరుకుంటున్నారు, సాధ్యం కాని హామీలు, జుట మాటలతో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి ఆరు నెలలు కాకముందే తీవ్ర వెతిరేకత ఉందని, బి ఆర్ స్ పార్టీ కి తెలంగాణ ఇకా ఏ మాత్రం ఆదరణ లేదని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 370 స్థానలతో సంచలన విజయం సాధిస్తుందని, అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్, యాత్ర సహ ఇంచార్జ్ రావుల రాంనాథ్ ,మాజీ ఎమ్మెల్యే లు చంద్రుపట్ల రాం రెడ్డి , బోడిగే శోభ , రామగుండం బీజేపీ ఇంచార్జ్ కందుల సంధ్య రాణి తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నుల పంపిణీ

చందుర్తి, ఫిబ్రవరి24, వాయిస్ టుడే : రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరులు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు జన్మదిన సందర్భంగా చందుర్తి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బీంరాజ్ కనకరాజు ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను, పెన్నులను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్టే ప్రభాకర్, జోగాపూర్ ఎంపీటీసీ మ్యాకల గణేష్ , నాయకులు దూది శ్రీనివాసరెడ్డి, నాయకులు లింగంపల్లి అజయ్,సంతపూరి బాలు,మల్యాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఊసకోయిల ప్రకాష్ పుట్టినరోజు వేడుకలు




భీమదేవరపల్లి వాయిస్ టుడే ఫిబ్రవరి 24 : కాంగ్రెస్ పార్టీ భీమదేవరపల్లి మండల మాజీ అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు మాడుగుల అమర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పుట్టినరోజు వేడుకల్లో ఊసకోయిల ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రజాసేవలో ముందుండే ఊసకోయిల ప్రకాష్ మున్ముందు ఉన్నత స్థాయికి వెళ్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పొన్నాల మురళి, బొల్లంపల్లి షెడ్రక్, బొల్లంపల్లి కాంతారావు, అంబాల రాజ్ కుమార్, బొల్లంపల్లి రంజిత్, గూళ్ళ పూర్ణం, గూళ్ళ రవిచందర్, గూళ్ళ మొగిలి, పంకెర్ల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# 37.70 కోట్లతో నక్కగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పునరుద్ధరణకు శంకుస్థాపన

**400 కోట్లతో ఇన్నోవేరా ఫ్యాక్టరీ శంకుస్థాపన**

**లిఫ్ట్ ఇరిగేషన్ విస్మరించిన బిఆర్ఎస్: ఉత్తమ్**



(వాయిస్ టుడే చింతలపాలెం) (ఫిబ్రవరి.23.2024) సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం చింతలపాలెం మండలంలో నక్కగూడెం గ్రామంలో లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని శంకుస్థాపన చేసిన మంత్రులు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రోడ్డు రవాణా శాఖ సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. మంత్రి ఉత్తం మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం లిఫ్టు ఇరిగేషన్లను విస్మరించి రైతులను మోసం చేసిందని రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని. ఇందిరమ్మ రాజ్యంలో అందరికీ ప్రతి సంక్షేమ పథకాలు అందుతాయని త్వరలో 200 యూనిట్ల కరెంటు బిల్లు కట్టాల్సిన అవసరం లేదని వంటగ్యాస్ 500 కే ఇస్తామని తెలిపారు.రైతును రాజును చేసే బాధ్యత మా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని ఆడపడుచులకు అండదండ కల్పిస్తామని అన్ని విధాల మహిళా సంఘాలను ఆదుకుంటామని అన్నారు రైతులకు ఉపయోగపడే లిఫ్టులను పునరుద్ధరిస్తామని అన్నారు 20 కోట్లతో పిఆర్ సిమెంట్ ఫ్యాక్టరీ నుండి డబల్ లైన్ రోడ్ల పనులకు. శంకుస్థాపనచేస్తామని ఈ సమావేశంలో మాట్లాడారు. తరువాత దొండపాడు ప్రాంతంలో ఇన్నోవేరా ఫ్యాక్టరీ శంకుస్థాపన చేశారు కార్యక్రమంలో ఉత్తం మాట్లాడుతూ 400 కోట్లతో ప్రారంభించారని ఇంత పెద్ద ఫ్యాక్టరీ కడుతున్న యాజమాన్యాన్ని కృతజ్ఞతలు తెలుపుతూ స్థానికులకు విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## ముగ్గురు మంత్రులు కలిసి మిర్చి తోటల్లో కూలీలతో హల్ చల్

నిత్యం సభలు, సమావేశాలు సమీక్షలతోపాటు సమస్యలు చెప్పుకునేందుకు వచ్చే కార్యకర్తలతో వారు నిత్యం ఎంతో బిజీగా ఉంటారు. బిజీగా ఉన్నా.. సమయం దొరికితే చాలు ప్రజలతో మమేకం అవుతారు. ఒకరు ధోవతి, మరోకరు తలపాగా, ఇంకొకరు సూటు బూటుతో కలిసిన ముగ్గురు మంత్రులు ఒకటయ్యారు.



హుజూర్ నగర్,ఫిబ్రవరి 24( వాయిస్ టుడే ప్రతినిధి ) సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ నియోజకవర్గం మేళ్ళచెరువు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు. అనంతరం చింతలపాలెం మండలం కృష్ణాపురం మీదుగా మంత్రుల కాన్వాయ్ వస్తోంది. పక్కనే ఉన్న మిర్చి తోటల్లో కూలీలు పని చేస్తున్నారు. మండుటెండల్లో పనిచేస్తున్న కూలీలపై మంత్రుల కన్ను పడింది. వెంటనే కాన్వాయ్‌ని ఆపించిన మంత్రులు.. కూలీల వద్దకు వెళ్లారు. మిర్చి తోటల్లో తిరుగుతూ మిర్చి పంటలను పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ముగ్గురు మంత్రులు. అనంతరం మిర్చి తోటల్లో పనిచేస్తున్న కూలీలతో ముగ్గురు మంత్రులు పొలం గట్టుపై కూర్చుని ముచ్చటించారు. రోజువారీ కూలీ ఎంత వస్తుంది.. ఇక్కడ కూర్చున్న మంత్రులు తెలుసా అంటూ కూలీలను ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయంటూ అడిగి తెలుసుకున్నారు మంత్రులు. జనం కష్టసుఖాల్లో కాంగ్రెస్ సర్కార్ తోడుంటుందని భరోసా ఇచ్చారు ముగ్గురు మంత్రులు. కాంగ్రెస్ సర్కార్ అందిస్తున్న గ్యారెంటీల గురించి వారికి వివరించారు. ఈ క్రమంలోనే ఇకపై ఒకటో తేదీ నుంచి మీరు ఇంటికి కరెంటు బిల్లు కట్టవద్దని మంత్రులు సూచించారు. ఆరు గ్యారెంటిలను అన్నింటినీ అమలు చేస్తామని మంత్రులు స్పష్టం చేశారు. ఊహించని పరిణామంతో షాక్ అయ్యిన రైతులు కూలీలు.. మంత్రులు సరదాగా ముచ్చటించడంతో కూలీలు సంతోషం వ్యక్తం చేశారు.

## పిల్లలను అపహరించే వ్యక్తిని పట్టుకొని పోలీసులకు అప్పగించిన స్థానికులు



వరంగల్ (వాయిస్ టుడే) వరంగల్ లోని ఏనుమాముల మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో మార్కెట్ సమీపంలో అనుమానా స్పదంగా సంచరిస్తున్న వ్యక్తి పిల్లలను అపహరిస్తుండగా స్థానికులు గుర్తించి, అనుమానాస్పద వ్యక్తిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. పిల్లలను అపహరించే వ్యక్తిని బీహార్ వాసిగా స్థానికులు అనుమానిస్తున్నారు. అ వ్యక్తికి సంబంధించిన బ్యాగ్‌లో కత్తిని గుర్తించామని స్థానికులు పేర్కొన్నారు. సోషల్ మీడియా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ అడుప మహేష్ మాట్లాడుతూ పిల్లలను అపహరించిన వ్యక్తుల విషయంలో పోలీస్ వారు అప్రమత్తంగా వ్యవహరిస్తూ సమాచారం అందిన వెంటనే స్పందిస్తున్నారని ఏనుమాముల సి ఐ, ఎస్ ఐ లకు సమాచారం అందించిన వెంటనే అనుమానితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులకు, సి ఐ, ఎస్ ఐ, లకు కృతజ్ఞతలను తెలియజేశారు.

## ఖానాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ పదవి మైనార్టీలకు కేటాయించాలి

**ఖానాపూర్ మస్జీద్ కమీటిల అధ్యక్షులు**

**ఖానాపూర్ ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ కు పత్రిక సమావేశం నిర్వహించి విజ్ఞప్తి**



ఖానాపూర్ , వాయిస్ టుడే ప్రతినిధి: నిర్మల్ జిల్లా ఖానాపూర్ శనివారం స్థానిక విశ్రాంతి భవనంలో ఖానాపూర్ లోని అన్ని మస్జీద్ కమిటీలు మరియు ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి మున్సిపల్ వైస్ చైర్మన్ పదవిని ముస్లిం మైనారిటీకి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మస్జీద్ కమిటీల ప్రతినిధులు మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం తో ఇటీవల పదవులు కోల్పోయిన చైర్మన్ వైస్ చైర్మన్ లను బల నిరూపణ ద్వారా ఈ నెల 28న ఎన్నిక నిర్వహించాలని నిన్న కౌన్సిలర్ లకు మున్సిపల్ కమిషనర్ నోటీసులు జారీ చేశారని గతంలో జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా మున్సిపల్ వైస్ చైర్మన్ లను ముస్లిం మైనార్టీ లకు కేటాయించి జనాభా ప్రాతిపదికన మున్సిపాలిటీల్లో జరిగే అన్ని నిర్ణయాల్లో మైనార్టీల పాత్ర ఉండేలా దాని వల్ల ఆ వర్గానికి సంబంధించిన సమస్యలు పరిష్కారం అయ్యేలా మైనార్టీలకు కేటాయించారన్నారు. ఈనెల 28 న జరగ బోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో ప్రవేశపెట్టిన అవిశ్వాసం అలాగే రాష్ట్రంలో అధికారం లో ఉన్నది కాంగ్రెస్ పార్టీ కాబట్టి అదే విధానంను కొనసాగిస్తూ మైనార్టీ లకు వైస్ చైర్మన్ పదవి కేటాయించాలని ఖానాపూర్ మైనార్టీ సంఘాలైన ముస్లిం జె ఏ సి అలాగే ముస్లిం ఎం డి సి మరియు అన్ని మస్జీద్ కమిటి ల ఆధ్వర్యంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ కు పత్రిక ముఖంగ విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ జామ మస్జీద్ కమిటీ ప్రతినిధి మునవర్ అహ్మద్ ఖాన్, మోహమ్మదీయా మస్జీద్ కమిటీ అధ్యక్షులు బషీర్ అహ్మద్, మదిన మస్జీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ ఫహీం, కరీం కాలనీ మస్జీద్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ సత్తార్, అర్ఫాత్ కాలనీ మస్జీద్ ప్రతినిధి షౌకత్ పాషా,ఖదీమ్ మస్జీద్ కమిటీ అధ్యక్షులు ఆమెర్, మస్జీద్ కమిటీల ప్రతినిధులు అబ్దుల్ గని, వాసే ఖాన్,సయ్యద్ అయ్యుబ్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో వ్యక్తిగత ఇష్టా రాజ్యాలు ఉండవు

**గ్రామ శాఖ మార్పులు ఇప్పట్లో లేవు..**

**ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి సూచనతో మండల పార్టీ నడుస్తుంది**


**మునగాల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు( కొప్పుల జైపాల్ రెడ్డి)**



మునగాల ఫిబ్రవరి 24 (వాయిస్ టుడే) మునగాల మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. రేపాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుల విషయంలో కొంతమంది కార్యకర్తలను ప్రోత్సహించి నూతన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగిందని మండల పార్టీ దృష్టికి రావడంతో పార్టీ క్యాడర్ లో గందరగోళం జరుగుతుందని ఇలాంటి విషయాలను మండల పార్టీ ఖండిస్తుందని తమకు తెలవకుండా ఇష్టారాజ్యంగా గ్రామ శాఖలు ఎన్నుకుంటే తగిన చర్యలు తీసుకుంటామని తెలియపరిచారు. అలాగే రేపాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా వరికెల రమేష్ కి పూర్తి బాధ్యతలు మండల పార్టీ సూచించిందని ఎవరైనా మరోసారి ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో ఆర్థిక భరోసా

**- మండల వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య.**



మునగాల ఫిబ్రవరి 24 (వాయిస్ టుడే ) మునగాల మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో శనివారం తాడ్వాయి గ్రామ పంచాయతీ పరిధిలోనీ చిర్రా శీరీష,బానోత్ సంధ్య లకు కళ్యాణ లక్ష్మి చెక్కులను వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య,తాహశ్ధీర్ వలిగొండ ఆంజనేయులు కలసి లబ్ధిదారుల కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెండిళ్లకు పెద్దన్నలా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా నిలుస్తున్నారని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేనెపల్లి వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ నీటితో చెరువులు నింపిత్రాగు నీటి సమస్య తీర్చాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు**



మునగాల ఫిబ్రవరి 24(వాయిస్ టుడే ) సాగర్ ఎడమ కాలువకు నీటిని వదిలి లిఫ్టుల క్రింద ఉన్న చెరువులను, కుంటలను నింపి రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి సమస్యకు పరిష్కారం చూపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. ఈ సంవత్సరం వేసవి ప్రారంభంలోని ఎండలు తీవ్రంగా మండి పోతున్నాయని దీంతో ఇప్పటికే బోర్లు, బావులో భూగర్భ జలాలు ఇంకిపోయి అడుగంటి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మరోపక్క మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో గ్రామాలలో మంచినీటి కొరత తీవ్రంగా ఏర్పడిందన్నారు .ఈ సమస్య పరిష్కారం కావాలంటేరాష్ట్ర ప్రభుత్వంవెంటనే సాగర్ ఎడమ కాలువ ద్వారా నీటిని వదలని కోరారు. ఈ విషయమైతక్షణమే రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జోక్యం చేసుకొని సాగర్ ఎడమ కాలువ ద్వారా నీటిని విడుదల చేసి లిఫ్ట్ ల క్రింద ఉన్న చెరువులు, కుంటలను నింపాలని కోరారు.

## పిట్లం మండల్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు




పిట్లం, వాయిస్ టుడే ఫిబ్రవరి 24 : కామారెడ్డి జిల్లా పిట్లం మండల్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావుముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ:- నియోజకవర్గంలోని సమస్యలు ప్రజలకు అందుతున్న సేవలు,సంక్షేమ పథకాలపై చర్చించారు. కొన్ని శాఖల పనితీరు పట్ల ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. అధికారులు,ఉద్యోగులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని సూచించారు.విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇతర గ్రామాలకు వెళ్లి చదువుకొనే విద్యార్థులకు స్కూల్ కు వెళ్లడానికి ఇబ్బంది కలగకుండా బస్సు సౌకర్యం కల్పించాలని రవాణా శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి పరీక్షలు సక్రమంగా నిర్వహించాలని ఎంఈఓ గారికి సూచించారు.ఈ సమావేశంలో జడ్పిటిసీ,ఎంపీపీ,ఎంపీటీసీలు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

**భట్టి విక్రమార్క మల్లు**



హుజుర్ నగర్, ఫిబ్రవరి 24( వాయిస్ టుడే ప్రతినిధి ) సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ నియోజకవర్గం చింతలపాలెం మండలం నక్కగూడెం గ్రామంలో కృష్ణ నదిపై గతం కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన లిఫ్ట్ పునరుద్దీకరణకు పనులను మంత్రులు బట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిసి పనులకు శంకుస్థాపన చేశారు,

డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో గత ప్రభుత్వం ప్రజల కోసం కాకుండా పాలకుల కోసమే పని చేసిందని విమర్శించారు. ప్రభుత్వం ప్రజల కోసం పనిచేసే ఉంటే ఈ లిఫ్టు పదేండ్ల క్రితమే పనిచేసేదన్నారు. కృష్ణా నది పక్కన ఉన్న ఈ ప్రాంత అభివృద్ధికి నోచుకోకపోవడం బాధాకరమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ.37 కోట్లను మంజూరు చేయించి ఈ లిఫ్ట్ పనులను మరమ్మతులను చేస్తున్నామన్నారు. దీని ద్వారా 3200 ఎకరాలకు పంటలకు సాగునీరు అందిస్తామన్నారు.

కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వాలు నిర్లక్ష్యం కారణంగా రోడ్లు, లిఫ్ట్ లు పనిచేయడం లేదని ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు .మా ప్రభుత్వంలో నిర్మించిన పనులు మాత్రమే కనబడుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం చేసిన పనులు ఎక్కడా కనబడడం లేదని విమర్శించారు. గత ప్రభుత్వంలో సీఎంను కలవకుండా హోమ్ మినిస్టర్ ను కూడా బయటకి పంపిన రోజులు ఉన్నాయని, కానీ మా ప్రభుత్వంలో సీఎంను నేరుగా కలిసి మీ సమస్యలను చెప్పుకోవచ్చన్నారు. లింగగిరి - యాతవాకిళ్ళ రోడ్డుకు రూ.20 కోట్లు, దొండపాడు-రాంపురం ఎక్స్ రోడ్డుకు రూ.20 కోట్ల నిధులు మంజూరు చేస్తున్నట్లు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రకటించారు.

ఉత్తమ్ మాట్లాడుతు.. ప్రాంతానికి గత ప్రభుత్వములో ఉన్న ఏ మంత్రి కూడా రాలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గతంలో నేనే వచ్చాను.. మంత్రి అయిన తర్వాత కూడా నేనే వచ్చానే తప్ప ఎవరూ రాలేదని ఈ ప్రాంత ప్రజల సమస్యలు ఏ ఒక్కరికి పట్టవు అని అన్నారు. నక్కగూడెంలో లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు రూ.37.70 కోట్లను మంజూరు చేశామన్నారు. రైతుల భూములకు నీరు అందించేందుకు రెడ్లకుంట్ల, అమరవరం, దొండపాడు, బెట్టెతండా గ్రామాల్లో లిఫ్టులను ఏర్పాటుకు ఇప్పటికే నిధులు మంజూరు చేశామన్నారు. హుజూర్ నగర్, కోదాడ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేస్తానన్నారు.

అనంతరం రోడ్డు అంట వెళ్తున్న సమయంలో మిరప తోటలో కూలీలతో మాట్లాడారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు వారికి చేరుతున్నాయా లేవో అడిగి తెలుసుకున్నారు. అనంతరం దొండపాడు గ్రామంలో రూ.400 కోట్లతో నిర్మించనున్న ఇన్నోవేరా లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ వెంకట్రావు, ఎస్పీ రాహుల్ హెగ్డే, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.






# విద్యార్థి దశ నుండి నైపుణ్యంతో కూడిన విద్యా అభినందనీయం

## తాహసిల్దార్ మహమ్మద్ అబ్దుల్ ఖయ్యాం

వాయిస్ టుడే: ఫిబ్రవరి 24(వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలోని అర్ అర్ గార్డెన్ లో విస్డం హై స్కూల్ యాజమాన్యం స్పర్శ పేరుతో అన్వాల్ వేడుకను ఘనంగా నిర్వహించారు విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తాహాసిల్దర్ మహమ్మద్ అబ్దుల్ ఖయ్యాం మాట్లాడుతు విభిన్నమైన విలువలతో కూడిన విద్య విధానం అవలంభిస్తు విద్యార్థులలో విద్యతో పాటు సామాజిక ,సాంఘిక ,సాంస్కృతిక ,ఆధ్యాత్మిక దేశం పట్ల భక్తి,భాధ్యత లతో విలువలను నేర్పుతూ విద్యార్థులకు క్రమ శిక్షణ తో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్ కు బంగారు బాటలు వేస్తున్న విస్డం హై స్కూల్ రాజు రెడ్డి విద్యా విధానం అభినందనీయం అని అన్నారు.

పురపాలక సంఘం చైర్మన్ మోర హన్మండ్లు మాట్లాడుతు పాఠశాల స్థాయి విద్యానే విద్యార్థులకు కీలకం అని ఈ చదువు ఎంత నాణ్యతగా ఉంటే విద్యార్థులు భవిష్యత్ లో అనేక రంగాలలో ఉన్నతంగా రాణిస్తారని ఇదే లక్ష్యంతో ముందుకు సాగుతు ఈ విద్యా సంస్థ తీరు అభినందనీయం అని విద్యార్థులు గూగుల్ సి ఇ ఓ సత్యనాదెళ్ళ లాంటి గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలని, బద్దకం వదిలి వేకువజామున లేపి చదివి పించాలని క్రీడలతో కూడిన విద్యను అందించాలని పేరెంట్స్ కు విజ్ఞప్తి చేశారు. ఎస్సై అజయ్ మాట్లాడుతు విద్యార్థుల పేరెంట్ లు నిత్యం ఒక కన్నువేసి ఉండాలని వారు ఎం చేస్తున్నారు ఎలా చదువుతున్నారు అనే విషయాల శ్రద్ధగా గమనించాలని సేల్ ఫోన్ సామాజిక మధ్యమలకు దూరంగా ఉంచాలని ముఖ్యంగా గంజాయి లాంటి మాదక ద్రవ్యాలను దారి చేరనివ్వకుదని సూచించారు. మోటివేషనల్ స్పీకర్స్ పవన్ వాబిలాల శ్రీశైలం పిల్లల పెంపకం గురించి తల్లిదండ్రులకు అద్భుతమైన అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నివేదిత రెడ్డి, ప్రెస్ జెఏసి అధ్యక్షులు వాసరి రవి,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్ పాల్గొన్నారు.



# సీ.యస్.అర్ నిధులతో మహిళలకు కుట్టు మిషిన్స్, వికలాంగులకు విల్ చైర్స్ అందించిన సి.జి.యం

### ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే యస్.బి.ఐ లక్ష్యం సి.జి.యం రాజేష్ కుమార్

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి24) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం యస్.బి.ఐ కొత్తగూడెం రీజనల్ ఆఫీస్ నీ సందర్శించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ ఈ యొక్క కార్యక్రమములో ముఖ్యముగా సి.జి.యం రాజేష్ కుమార్ అధ్వర్యంలో సి.యస్.అర్




నిధులతో మహిళలకు కుట్టు మిషన్స్, వికాలంగులకు వీల్ చైర్స్ అందించడం జరిగింది అనంతరం కష్టమర్ల తో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యక్రమాన్ని ఉద్దేశించి రాజేష్ కుమార్ మాట్లాడుతూ బ్యాంకు సర్వీస్ లు ప్రజలు ఉపయోగించుకోవాలని కొత్తగా డోర్ స్టర్ సర్వీస్ ఏర్పాటు చేయడం జరిగింది దీని వల్ల ఉపయోగం ఈ యొక్క యాప్ నీ ఇన్స్టాల్ చేసుకుంటే ఇంటి దగ్గరే ఉండి సేవలు,క్యాష్ విత్ డ్రాలు, డిపాజిట్లు,చెక్ ట్రాన్స్ఫర్ ఇంటి దగ్గర నుండి పొందే అవకాశం కల్పించింది,దీని వల్ల ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది, అదే విధంగా కొత్తగా ట్రైబల్స్ ప్రాంతాల్లో నివసించే వారికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బంపర్ ఆఫర్ ఇచ్చింది హౌసింగ్ లోన్ కావాలి అనుకునే వారికి ముప్పైలక్షల వరకు పెంచారు,పర్సనల్ లోన్స్ కావాలి అనుకునే వారికి గంట లోపు లోన్ చేసి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు అనంతరం హై వాల్యూ కస్తమర్లతో కూడా మీటింగ్ జరిగింది. ఈ క్రయక్తమములో ధ్యుపిటి జనరల్ మేనేజర్,అడ్మిన్ స్టేటివ్ ఆఫీస్ వరంగల్ వివేక్ చంద్ర జేశ్వల్,కొత్తగూడెం రీజనల్ మేనేజర్ శ్రీనివాస రామారావు,విద్యానగర్ కాలనీ యస్.బి.ఐ మేనేజర్ బాదావత్ జగన్ మరియు కొత్తగూడెం జిల్లా అన్నీ బ్యాంకుల మేనేజర్స్ పాల్గొన్నారు

# రాజ్యాంగం పౌరులకు అందించిన ఆయుధం “ఓటు హక్కు”




కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ,ఫిబ్రవరి 24,వాయిస్ టుడే : భారత రాజ్యాంగం దేశ పౌరులకు కల్పించిన అభివృద్ధి ఆయుధం ఓటు హక్కు. రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని అర్హత కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేస్తూ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాజాత బృందం సభ్యులు విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శనివారం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ (టి) మండల కేంద్రంలో నూతన ఓటరు నమోదు, ఓటు ఆవశ్యకత, ఓటు హక్కు వినియోగంపై కళాజాత ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు హక్కు విశిష్టతపై పాటల ద్వారా ప్రచారం నిర్వహించారు. రాజ్యాంగం ప్రజలకు కల్పించిన గొప్ప ఆయుధం, దేశ అభివృద్ధికి సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎంచుకొని అభివృద్ధి, సంక్షేమాన్ని మారుమూల ప్రాంతాలలోని అర్హులైన లబ్ధిదారులకు అందించవచ్చని, దేశాన్ని అన్ని రంగాలలో ముందంజలో ఉంచవచ్చని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఆలపించిన గీతాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ హెచ్. ఆర్. మేనేజర్ మల్లేష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.సత్యనారాయణ, తహసిల్దార్ శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి దుర్గయ్య, సహాయ పంచాయతీ అధికారి రామ్మోహన్, ఇంచార్జ్ ఎంపీవో కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి

### స్వీప్ నోడల్ అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్




కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా,ఫిబ్రవరి 24,వాయిస్ టుడే :18 సం. ల వయసు నుండి ఓటరు జాబితాలో వివరాలు నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరు ఎన్నికలలో తమ ఓటు హక్కును ఖచ్చితంగా వినియోగించుకోవాలని స్వీప్ నోడల్ అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్ అన్నారు. శనివారం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని రెబ్బెన మండలంలో గల గంగాపూర్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి జాతరలో ప్రజలందరికీ అవగాహన కల్పించే విధంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే నిర్వహించిన కళాజాత ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వీప్ నోడల్ అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో జిల్లాలో అర్హత గల ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా నిర్భయంగా, నిష్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకుని సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ప్రలోభాలకు పాల్పడితే కంట్రోల్ రూమ్, సి విజిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా సి విజిల్ పై అవగాహన కొరకు కరపత్రాలను పంపిణీ చేశారు. జాతరలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే చేపట్టిన కళాజాత ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నిరోధానికి కలిసికట్టుగా కృషి చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ...**

**మత్తు పదార్థాల నిరోధానికి కలిసికట్టుగా కృషి చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది: జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



కామారెడ్డి బ్యూరో పిబ్రవరి24 వాయిస్ టుడే): మత్తు పదార్థాల నిరోధానికి కలిసికట్టుగా కృషి చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో శనివారం జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. దేశ భవిష్యత్తుకు కీలకమైన యువత, విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్న మత్తు పదార్థాలు రవాణా కాకుండా చూడాలన్నారు. జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై సమావేశంలో చర్చించి వాటిని నియంత్రణకు చేపట్టవలసిన చర్యలను వివరించారు. సమాజానికి పెను ప్రమాదకరంగా మారిన మాదక ద్రవ్యాలపై ఉక్కు పాదం మోపేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయవలసిన అవసరం ఉందన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు అలవాటు పడి వాటికి బానిసలుగా మారిన వారు వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా నష్టపోతారని చెప్పారు. మాదకద్రవ్యాల వినియోగంతో దుష్పరిణామాలపై యువతకు అవగాహన కల్పించేందుకు విస్తృతస్థాయిలో చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశంలో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ అధికారి బావయ్య, జిల్లా వ్యవసాయ అధికారిని భాగ్యలక్ష్మి, జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం, విద్య, వైద్యం, ఐసిడిఎస్ అధికారులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల సహకారంతో 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారం

వాయిస్ టుడే ప్రతినిధి ఖానాపూర్: నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 126 మంది విద్యార్థుల కు పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల ఆర్థిక సహకారం తో శనివారం నుండి అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు ఉదయం 8 గంటలనుండి రాత్రి 8 గంటల వరకు పాఠశాలలోనే ఉండి శ్రద్ధతో చదువుకుంటున్నారు. అంత ఉదయము ఇంటి వద్ద నుండి విద్యార్థులు ఏమి తినకుండా రావడము గమనించిన పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు వారి ఆకలి తీర్చాలని భావించి 10వ తరగతి పరీక్షలు పూర్తి అయ్యేవరకు ఉదయం, సాయంత్రం 126 మంది విద్యార్థులకు పాఠశాలలోనే తయారుచేసే అల్పాహారం అందించాలని నిర్ణయించుకున్నారు. ప్రధానోపాధ్యాయులు ఇర్రి నరేందర్ రెడ్డి, విషయ నిపుణులు బోనగిరి నరేందర్ రావు, తొంటి శంకర్, కుర్ర శేఖర్, జాడి శ్రీనివాస్, వెన్నం అంజయ్య, కందూరి శ్రీనివాస్, పుప్పాల స్వప్న, మారుతి, గంగాధర్, రమేష్ లు దీనికి కావాల్సిన నిధులను తామే భరించుకోవాలని నిర్ణయించుకొని శనివారం నుండి పాఠశాల లో అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించారు. పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో ఉపాధ్యాయుల ప్రయత్నాన్ని పలువురు అభినందించారు.



# నూతన కార్యదర్శికీ ఘన సన్మానం

### కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

ధర్మపురి : ఫిబ్రవరి 24 (వాయిస్ టుడే) జగిత్యాల జిల్లాలోని బుగ్గారం మండల కేంద్రంలో గల స్థానిక బుగ్గారం గ్రామ పంచాయతీ కార్యాలయం యందు బుగ్గారం గ్రామ పంచాయతీ నూతన కార్యదర్శిగా మహ్మద్ అక్బర్ పదవి బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంగా శనివారం రోజు మధ్యాహ్నం వేళలో బుగ్గారం మండల గౌడ సంఘము అధ్యక్షుడు మూల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆయనకు హృదయ పూర్వక శు భాకాంక్షలు తెలిపి శాలువా కప్పి వారిని ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో వారితో పాటు, బుగ్గారం మండల వైస్ ఎంపీపీ జోగిన్ పెల్లి సూచేందర్, బుగ్గారం గ్రామ మాజీ సర్పంచ్ మూల సుమలత గౌడ్ – శ్రీనివాస్ గౌడ్, బుగ్గారం తెరాస గ్రామ శాఖ అధ్యక్షుడు ఫోన్నం సత్తన్న గౌడ్, బుగ్గారం గ్రామ పంచాయతీ పాలక వర్గ మాజీ వార్డ్ సభ్యుడు ఫోన్నం శంకర్ గౌడ్, మున్నూరు కాపు సంఘము బుగ్గారం గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల లింగన్న పటేల్, కేతి చిలుకన్న, నాగునూరి శ్రీనివాస్ లతో పాటు, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, స్థానిక యువత, తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన జాతర వన ప్రవేశం చేసిన సమ్మక్క సారలమ్మ

### లక్ష యాభై వేల మంది దర్శించుకున్నారని అంచనా

రామకృష్ణాపూర్ ఫిబ్రవరి 24 (వాయిస్ టుడే): నాలుగు రోజులపాటు అంగరంగ వైభవంగా సాగిన జాతర శనివారం చివరి రోజు దేవతల వన ప్రవేశంతో సమాప్తం అయింది. మందమర్రి ఏరియా ఆర్కె వన్ ఏ పాల వాగు సమీపంలో సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద పూజారులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గద్దెల వద్ద నుండి డబ్బు చప్పుల నడుమ సమ్మక్క సారలమ్మ వన ప్రవేశం చేశారు. బుధవారం సారలమ్మ పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెకు చేరుకోగా,గురువారం సమ్మక్క తల్లి కొలువుదీరింది. నలుగురు గద్దలపై ఆశీనులు అయ్యారు. శుక్రవారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సుమారు లక్షల 50 వేల మంది అమ్మవార్లను దర్శించుకున్నారని అంచనా నాలుగు రోజులపాటు జరిగిన ఈ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ నేతృత్వంలో రామకృష్ణాపూర్ పట్టణ ఎస్ఐ సబ్ డివిజన్ పోలీసులు పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు. వారితోపాటు ఎస్ అండ్ పిసి అధికారులు యూనియన్ నాయకులు సిబ్బంది విధులను నిర్వహించారు.

# కొత్తగూడెం ఏరియాలోని ఆర్.సి.హెచ్.పిని సందర్శించిన రైల్వే అధికారులు



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి24) శనివారం నాడు అరవింద్ మాలాడే, IRS, సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ & చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్, సౌత్ సెంట్రల్ రైల్వేస్, మరియు, సీనియర్ డివిజనల్ ఇంజనీర్ దినకర్, ఏరియా ఆఫీసర్ మీనా కుమార్, మరియు ఇతర సీనియర్ రైల్వే అధికారులు ఆర్.సి.హెచ్.పి ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఆర్.సి.హెచ్.పి నుండి బొగ్గు రవాణా గురించి అడిగి తెలుసుకున్నారు మరియు రుద్రంపూర్ సైడింగ్ (RUSG)ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు మరియు కొత్తగూడెం ఏరియా ఇంజనీర్ వి. వి. దుర్గా ప్రసాద్ మరియు ఆర్.సి.హెచ్.పి ఇంచార్జ్ ఎస్కే. కరీముల్లా మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆగని అక్రమ దందా

**అధికారులు పలుమార్లు హెచ్చరించినప్పటికీ యదేచ్ఛంగా ఇసుక అక్రమ రవాణా**

**పలు అనుమానాలకు చోటు**

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 24: నిర్మల్ జిల్లాలోని చిట్యాల వాగు సమీపంలో నుండి అక్రమంగా ఇసుక రవాణా జరుగుతుంది దీనిపై అధికారులు పలుమార్లు హెచ్చరించినప్పటికీ తమ మాటను లెక్కచేయకుండా యదేచ్ఛంగా అక్రమ రవాణా జరుగుతుంది. దీంతో అధికారులు అక్రమార్కులు ఒకటయ్యారాన్ని అనుమానాలు రేకెత్తిస్తున్నాయి పలుమార్లు మీడియాలో కథనాలు వచ్చినప్పటికీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ ఉండడం అనుమానాలను మరింత బలం నీ చేకూరుస్తుంది. గత నెల రోజులుగా స్థానిక వాగులో నుండి రవాణా చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు లక్షలు అర్జిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. టక్టర్ల కు సరైన పత్రాలు లేకపోవడం లైసెన్సులు కూడా లేని వాహనాలను వాగులో దించి ఇసుకను స్థానిక పట్టణ కేంద్రానికి తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు స్థానిక ఎమ్మార్వో ఆఫీసులో ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు సర్వేల పేరుతో కాలయాపన చేస్తూ పట్టించుకోవడంలేదని ఆరోపణలు వస్తున్నాయి ఇప్పటికైనా అధికార యంత్రాంగం మేలుకొని ప్రకృతిని కాపాడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

**విడిసిల ఆధ్వర్యంలో రవాణా**



జిల్లా కేంద్రంలోని ఆలూర్ వేంగపేట్. సోన్ కుచన్పల్లి బైంసా మండలంలోని . బిజ్జూర్ పెండ్పెలీ. ఎగ్గాం. గ్రామాల నుండి ఇసుక అక్రమ రవాణా జరుగుతుంది దీనిపై సమీప గ్రామాలు ఆధిపత్యం చెలాయిస్తూ అనధికారికంగా రసీదు చింపుతు డబ్బులు వసూలు చేస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకుంటున్నప్పటికీ అవి పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయలేకపోతున్నాయి. దీంతో అక్రమార్కులు మరింత ఇష్టం వచ్చినట్టు ఇసుకను బకాసుర్ల తోడిస్తున్నారు. దీనిపై మైనింగ్ శాఖ రెవిన్యూ శాఖ పూర్తిస్థాయిలో స్థానిక అధికారుల చేత అరికట్టాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. అయినప్పటికీ చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు. దీంతో పలు అనుమానాలకి చోటును కల్పిస్తున్నాయి.రాజకీయ నాయకులు పలుకుబడి ఉండడంతో వీడీసీ యాజమాన్యాలు మరింత రెచ్చిపోతున్నాయి. అధికార పార్టీ నాయకులమని చెప్పి మరి కొంతమంది రెచ్చిపోతున్నారు దీంతో ఇసుక అక్రమ రవాణా మరింత జోరుగా కొనసాగుతుంది ఇప్పటికైనా అధికారులు తమ బాధ్యత నిర్వహిస్తూ అక్రమార్కుల ఆట కట్టించాలని పలువురు కోరుతున్నారు.




## ఘనంగా సైన్స్ ఫెయిర్ కార్యక్రమం

వాయిస్ టుడే ఫిబ్రవరి 24: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలో నెక్సస్ టెక్నో స్కూల్ నందు శనివారం రోజున ఘనంగా సైన్స్ ఫెయిర్ నిర్వహించడం జరిగినది. దానిలో భాగంగా నర్సరీ నుండి ఏడవ తరగతి విద్యార్థులు వివిధ రకాల వర్కింగ్ మోడల్స్ ప్రదర్శించినారు. ఈ ప్రదర్శనలో విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు వీక్షించి ప్రాజెక్ట్ మోడల్ యొక్క వివరములను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కర్ణిక మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సైన్స్ పట్ల అవగాహన పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైభవంగా బ్రహ్మంగారి గోవిందమ్మ కళ్యాణ మహోత్సవం



సోన్, ఫిబ్రవరి 24 (వాయిస్ టుడే) సోన్ మండలం కడ్తాల్ గ్రామంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆశ్రమం రెండవ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమ్మ కళ్యాణ మహోత్సవం శనివారం అత్యంత కన్నుల పండువగా నిర్వహించారు. ఆశ్రమ వ్యవస్థాపకులు రామానంద స్వామి ఉదయం స్వామివారికి విశేష పూజలు జరిపారు. హోమం నిర్వహించిన అనంతరం పండితుల మంత్రోచ్ఛరణల మధ్య కమణీయంగా కల్యాణోత్సవం జరిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, విశ్వబ్రాహ్మణ సంఘం కులస్తులు పాల్గొన్నారు.

## కడ్తాల్‌లో ముస్తాబైన పెద్దమ్మ తల్లి ఆలయం



సోన్, ఫిబ్రవరి 24( వాయిస్ టుడే ) సోన్ మండలం కడ్తాల్ గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనకు ఆలయాన్ని సర్వంగా సుందరంగా ముస్తాబు చేశారు. ఈ నెల 25 నుండి వచ్చే నెల మార్చి 3 వరకు ప్రతిష్టాపన వేడుకలు నిర్వహిస్తున్నామని ముదిరాజ్ సంఘ కులస్తులు తెలిపారు. ఆదివారం ఉదయం అమ్మవారి విగ్రహ ఊరేగింపు, సోమవారం విగ్రహ ప్రతిష్టాపన, శుక్రవారం పోచమ్మ బోనాలు, శనివారం పెద్దమ్మ తల్లి బోనాలు, మార్చి మూడున పెద్దమ్మ తల్లి పండుగ ఉంటుందని తెలిపారు.

## స్లాట్ బుక్ చేసుకున్న డబ్బులు ఇస్తేనే రిజిస్ట్రేషన్లు



నారాయణఖేడ్ , వాయిస్ టుడే ఫిబ్రవరి 24: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ డివిజన్ పరిధిలో భూమి కొనుగోలుకు స్లాట్ బుక్ చేసుకున్న డబ్బులు ఇస్తేనే రిజిస్ట్రేషన్లు చేయడం దారుణం అని సిపిఎం నారాయణఖేడ్ ఏరియా కార్యదర్శి అతిమేల మానిక్ అన్నారు.శనివారం నాగల్ గిద్ద మండల తహసీల్దార్ ఆఫీస్ స్లాట్ బుక్ చేసుకున్న వారు రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో భాదితులు ఆందోళనకు దిగరని జిల్లా ఉన్నత అధికారులు విచారణ జరిపి రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తుందని అన్నారు. హైదరాబాద్ సుదూర ప్రాంతాల నుండి ఫాం ల్యాండ్ కొనుగోలు చేయడం కోసం స్లాట్ బుక్ చేసుకుంటున్నారు.వాళ్ళు వచ్చి ఈ రోజు మా రిజిస్ట్రేషన్ అంటే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. డబ్బులు ఇస్తే తప్ప రిజిస్ట్రేషన్లు చేయడం లేదని అన్నారు రెవెన్యూ ఆఫీసర్లో రిజిస్ట్రేషన్ లో జరుగుతున్న అవకతవకలు అవినీతిపై విచారణ జరిపి కఠినమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది.

## సంతోష్ డెంటల్ మల్టీ స్పెషాలిటీ 6 వ వార్షికోత్సవ వేడుకలు

**హాజరైన ప్రజా ప్రతినిధులు' వైద్యులు.**




తూప్రాన్, ఫిబ్రవరి 24 వాయిస్ టుడే ప్రతినిధి :- మెదక్ జిల్లా తూప్రాన్ లోని సంతోష్ మల్టీ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్ ఎండి డాక్టర్ అసోసియేషన్ సమన్వయ కర్త డాక్టర్ కల్లూరి సంతోష్ ఆధ్వర్యంలో డెంటల్ క్లినిక్ లో ఆరవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా మెదక్ జిల్లా ఎంపీపీలపోరం అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, నాయకులు శేఖర్ గౌడ్ శ్రీనివాస్ బజే వేంకటేశ్ ,సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు హాజరై కేకు కట్ చేసి డాక్టర్ సంతోషంను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా డా.మల్లురవిని ప్రకటించాలి: దారా భాస్కర్



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా (ఫిబ్రవరి 24) జడ్చర్ల టౌన్ :ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం నమ్మకంగా పనిచేస్తూ, గత ఎన్నికల్లో ప్రభుత్వ ఏర్పాటు కోసం నిస్వార్థంగా పని చేసి, సీనియర్ నాయకులు గా ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంతి గా ఉన్నా రేవంత్ రెడ్డి కి అండగా ఉంటూ ,పార్టీలో సమస్య ఉన్నా ప్రతి చోట పెద్దన్న పాత్ర పోషిస్తూ సమన్వయ పరుస్తూ పార్టీ ముందుకు నడుపుతూ ,సామాన్య ప్రజలకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే డా.మల్లురవి ని నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించాలి. డా.మల్లురవి ని ఎంపీగా గెలిపించికొని, వారు పార్టీ కోసం పనిచేసిన కష్టానికి బదులుగా తగిన గౌరవాన్ని ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ పైన, నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని నిఖార్సైన కాంగ్రెస్ కార్యకర్తలపైన ఉంది అని ఒక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా భావిస్తున్నాను.

## ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుని పరామర్శించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



మక్తల్ ఫిబ్రవరి 24 వాయిస్ టుడే ప్రతినిధి: హైద్రాబాద్ కాచిగూడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మక్తల్ నియోజకవర్గ కేంద్రానికి చెందిన వెంకటేష్ కుమారుడు ఓం ప్రకాశ్ ని మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పరామర్శించారు. ప్రభుత్వం తరపున అవసరమైన సహయ సహకారాలు తప్పకుండా అందిస్తామని, మెరుగైన వైద్యం అందించి త్వరగా పూర్తిగా కోలుకునేలా చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. తండ్రి వెంకటేశ్ కు ధైర్యం చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అధైర్యపడవద్దని, తామంతా అండగా ఉన్నామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యేతోపాటు స్థానిక నేతలు సైతం పరామర్శించారు.

## కామారెడ్డి పాస్పోర్ట్ ఈ సేవ కేంద్రాలలోఅగ్ని కీలలు... - ముఖ్యమైన సమాచారం దగ్ధం..?



కామారెడ్డి బ్యూరో ఫిబ్రవరి 24 (వాయిస్ టుడే): కామారెడ్డి జిల్లా కేంద్రంలో వరుస అగ్నిమాపక ఘటనలు పలు అనుమానాలకు తావిస్తున్నాయి. మొన్న అయ్యప్ప షాపింగ్ మాల్, నేడు పాస్పోర్ట్ కార్యాలయం ఈ సేవ కేంద్రాలు అగ్నికేలకు ఆహుతి కావడం పలు అనుమానం తావిస్తుంది. పాస్పోర్ట్ కార్యాలయంలో పలు కీలక సమాచారం దగ్ధమైన వైనం నెలకొంది. పోలీస్ స్టేషన్ కు కూతవెటు దూరంలో నిజం సాగర్ చౌరస్తాకు సమీపంలో రద్దీగా ఉండి సమయంలోనే ఇలాంటి ఘటన జరగడం, విపత్తే నా లేక మానవ ఘటనన అని అనుమానాలు ప్రజలలో నెలకొన్నాయి. ఏదేమైనా జరిగిన నష్టం. పూడ్చలేనిది, అధికారులు శాఖ పరమైన పర్యవేక్షణ లేకపోవడం, నిఘ విభాగాల నిర్లక్ష్యం, రాష్ట్రంలో కామారెడ్డి కి ఇబ్బందికర పరిస్థితులు తెస్తున్న వైనం నెలకొంది. నష్టం ఎంత జరిగింది అనేది పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. పలు శాఖలు సమయంతో మంటలను ఆర్పి వేశారు.



## స్వయం పరిపాలన దినోత్సవం

మక్తల్ ఫిబ్రవరి 24 వాయిస్ టుడే ప్రతినిధి: ఈరోజు స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం జరిగింది విద్యార్థులు స్వయంగా వివిధ పాత్రలు ఉపాధ్యాయులుగా విధులు సక్రమంగా నిర్వర్తించారు భవిష్యత్తులో కచ్చితంగా ఉపాధ్యాయ వృత్తిని చేపడతామని విద్యార్థుల యొక్క కోరిక వివిధ రంగాలు ఎన్ని ఉన్నప్పటికీ కూడా ఉపాధ్యాయ వృత్తి చాలా శ్రేష్టమైనదని ఉన్నతమైనదని వారు భావించి భవిష్యత్తులో సమాజ సేవలో విద్యాభివృద్ధికే పాటు పడతామని విద్యార్థులు భావాలను తోటి విద్యార్థులతో పంచుకున్నారు ఇట్టి స్వయం పరిపాలన దినోత్సవం, లో కలెక్టర్ గా విజయ భాస్కర్, గజిటెడ్ హెడ్మాస్టర్ గా దత్తాత్రేయ, డి ఈ ఓ గా కిషోర్ , ఎం ఈ ఓ గా మధు ఉపాధ్యాయులుగా పీటీలుగా అటెండర్ గా 46 మంది విద్యార్థులు ఈ రోజు స్వయం పరిపాలన దినోత్సవంలో పాలుపంచుకున్నారు.

## సాఫ్ట్వేర్ కంపెనీని సందర్శించిన బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు




మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 24 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కంప్యూటర్ విభాగం ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా స్థానిక వాల్యూ పిచ్ అనే సాఫ్ట్వేర్ కంపెనీని సందర్శించారు. వాల్యూ పిచ్ డైరెక్టర్ కిరణ్ మృదుల, సీటీవో రఘుబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు విద్యార్థులకు కావలసిన కంప్యూటర్ మెలకువలు, సాంకేతిక పరిజ్ఞానం, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ గురించి తెలుసుకున్నారు.

## నిన్నెల్ పోలీస్ స్టేషన్ పరిధిలో స్పూరియాస్ సీడ్స్ నేరస్తుల బైండోవర్



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 24 2024 (వాయిస్ టుడే) : శనివారం నెన్నెల పోలీస్ స్టేషన్ పరిధిలోని స్పూరియాస్ సీడ్స్ (పత్తి విత్తనాలు) కేసులలోని పాత నేరస్తులకు సీఐ అఫ్జల్ సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారి యాంటిసిడేన్స్ తెలుసుకొని, ఇకముందు అలాంటి బిజీ -3 పత్తి విత్తనాలు అమ్మవద్దని వాటి వల్ల గ్లైపోసిట్ వాడకం వల్ల క్యాన్సర్ ముప్పు ఉందని ప్రభుత్వం వీటిని నిషేధించింది, కాబట్టి ఎవరు కూడా ఇట్టి విత్తనాలు వాడడం, అమ్మడం నేరమని నిబంధనలు అతిక్రమించి ఎవరైనా ఈ బిజీ-3 రకం విత్తనాలు అమ్మిన, కొన్న మాకు తెలియజేయాలని సూచించడమైనది, పోలీసు వారి సూచనలు ఎవరైనా పెఢ చెవినపెట్టి, విత్తనాల వ్యాపారం చేసినట్లయితే పిడి ఆక్ట్ పెట్టడానికి కూడా వెనకాడబోమని తెలియజేయడమైనది ఇట్టి కేసులలో నిందితులు 11 మందిని నెన్నెల తాసిల్దార్ ముందు హాజరు పరిచి మంచి ప్రవర్తన గురించి 100000/-రూపాయలకు బాండ్ తీసుకునైనది.

## సైబర్ నేరాలుపై అవగాహన సదస్సు



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 24 2024 (వాయిస్ టుడే) : కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా శనివారం నెన్నెల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో సైబర్ నేరాలపై మరియు కెరీర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన బెల్లంపల్లి రూరల్ సిఐ అబ్జాలుద్దీన్, నెన్నెల ఎస్. ఐ పి.శ్యామ్ పటేల్, కవిత (ఎస్.ఓ), ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐ మాట్లాడుతూ సైబర్ నేరాలు పెరిగిపోయాయని ప్రతి ఒక్కరూ డిజిటల్ లావాదేవీలు చేస్తున్నందున అప్రమత్తంగా ఉండాలని ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ కు సీక్రెట్ పాస్వర్డ్ పిల్లలకు చెప్పకూడదని పాస్వర్డ్ అవసరాన్ని బట్టి మారుస్తుండాలని బ్యాంకుల నుండి మాట్లాడుతున్నాం అని మోసగాళ్లు మాట్లాడే అవకాశం ఉంది కాబట్టి ఎట్టి పరిస్థితిలో పాస్వర్డ్, అకౌంట్ డీటెయిల్స్, ఓటిపి చెప్పకూడదని బ్యాంకు నుండి కస్టమర్స్ కి ఫోన్ చేయడం జరగదని గుర్తుతెలియని వ్యక్తులు పంపే మెసేజ్లకు, లింకులకు, చార్ట్స్ కు స్పందించవద్దని తెలిపినారు. సైబర్ ఫ్రాడ్ నివారణకు అవగాహన ఒక్కటే మార్గమని, చదువుకున్నవాళ్లు సాఫ్ట్వేర్ ఉద్యోగులు కూడా సైబర్ మోసాలకు గురవుతున్నారని తెలిపారు. మీరు సైబర్ వారియర్స్ లాగా ఒక్కొక్కరు (10) మందికి మీ బంధుమిత్రులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించి వారు మోసపోకుండా చూడాలని కోరరు.

ఎస్సై మాట్లాడుతూ ఇన్స్టంట్ లోన్ ఆప్స్ కు దూరంగా ఉండాలని, కస్టమర్ కేర్ నెంబర్ను గూగుల్ లో వెతకవద్దని ఆయా సంస్థల అధికారిక వెబ్సైట్ నుండి మాత్రమే పొందాలని, అపరిచిత ఫేస్బుక్, వాట్సప్, వీడియో కాల్స్ కు స్పందించవద్దని లాటరీ వచ్చిందని కొంత సొమ్ము ట్యాక్సుల రూపేనా చెల్లించాలని వచ్చే కాల్స్ కి, ఉత్తరాలకి స్పందించవద్దని, అన్ వెరిఫైడ్ యాప్స్ వెబ్సైట్స్ అందించే ప్రకటనలు నమ్మవద్దని వారిచ్చే మోసపూరిత ఆఫర్లకు స్పందించవద్దని, ఓఎల్ఎక్స్, మ్యాజిక్ పిక్స్, 99 ఎకర్స్ లాంటి యాపులలో ఆర్మీ జవాన్లమని అధికారులమని ఎవరైనా సంప్రదిస్తే నమ్మి మోసపోవద్దని ఈజీ రిటర్న్స్, కమిషన్ బేస్ సైట్లలో పెట్టుబడి పెట్టద్దని పాస్వర్డ్, ఓటిపి పిన్ లాంటివి ఎవరికి ఎట్టి పరిస్థితుల్లో షేర్ చేయవద్దని సూచనలు ఇచ్చారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930, 100 కానీ లేదా www.cybercrime.gov.in సైట్ లో రిపోర్ట్ చేయాలని సూచించారు.